

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 10, అక్టోబర్ 2026 16 పేజీలు





నేటి నుంచి బతుకమ్మ

పూల జాతర

తొలి రోజు ఎంగిలిపూల బతుకమ్మ సంబురం

పూలనే భగవంతునిగా పూజించే పల్లె వేడుక

సద్దుల బతుకమ్మ వరకు ప్రతిరోజూ అంబరాన్నంటే సంబురాలు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: సంస్కృతి సాంప్రదాయాలకు, ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తున్న బతుకమ్మ సంబురాలు పెద్దరామావాస్య శనివారం నుంచి ప్రారంభమవు తున్నాయి. తొలి రోజు ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలను ఊరురా సంబురంగా నిర్వహిస్తారు. పూలనే భగవంతునిగా పూజించే ప్రత్యేకమైన సంబురాలు మన తెలంగాణ పల్లె ప్రాంతాలకే సొంతం. ఎంగిలిపూల బతుకమ్మ నుంచి ప్రారంభమయ్యే పూల జాతర తొమ్మిది రోజులపాటు ఊరూరా ఉప్పొంగే ఉత్సాహంతో నిర్వహించి చివరి రోజు సద్దుల బతుకమ్మ సంబురాలతో నిలుస్తాయి. తెలంగాణకే సొంతమైన బతుకమ్మ పూల సంబురాల్లో ఊరువాడ ప్రతి ప్రాంతంలోని ఆడపడుచులంతా కలిసిమెలిసి ఐక్యతతో పూల పండుగలో భాగస్వాములు అవుతారు.

2లో

బండి సంజయ్ భవానీ దీక్ష షురూ..

మహాశక్తి ఆలయంలో మాలాధారణ

11 రోజులపాటు దీక్షలో కొనసాగనున్న కేంద్ర మంత్రి

దసరా వరకు ఆలయంలో అమ్మవారి సేవలోనే తరించనున్న బండి బండి సంజయ్

భవానీ మలాధారణ భక్తులతో సందడిగా మారిని మహాశక్తి ఆలయం

ఆలయంలోనే ఉంటూ నవరాత్రి ఉత్సవాలను స్వయంగా పర్యవేక్షిస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్

2లో



కరీంనగర్, ప్రభాత వార్త : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ భవానీ దీక్ష చేపట్టారు. కరీంనగర్ లోని శ్రీ మహాశక్తి అమ్మవారి ఆలయంలో వేద పండితుల ఆశీర్వచనాల మధ్య మాలాధారణ గావించి ఎర్రని వస్త్రాలు ధరించి అమ్మవారి దీక్ష చేపట్టారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 11 రోజుల పాటు బండి సంజయ్ దీక్షలో కొనసాగను న్నారు. ఈ 11 రోజులు పూర్తిగా ఆలయంలోనే ఉంటూ అమ్మవారి సేవలో తరించనున్నారు.

రూ. 5.80 కోట్ల ప్రభుత్వ ధాన్యం స్వాహా...!

హుజూరాబాద్ రాజరాజేశ్వర రైస్ మిల్లులో భారీ గోల్‌మాల్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) కింద ప్రభుత్వం అప్పగించిన కోట్లాది రూపాయల విలువైన ధాన్యాన్ని స్వాహా చేసిన రైస్ మిల్లు యజమానులపై హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ప్రభుత్వ ఖజానాకు సుమారు రూ. 5.80 కోట్ల మేర గండికొట్టిన ఈ వ్యవహారంలో పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం. రజనీకాంత్ ఫిర్యాదు మేరకు పోలీసులు చర్యలు చేపట్టారు. వివరాల్లోకి వెళితే... హుజురాబాద్‌కు చెందిన ఎం/ఎస్ వినాయక ట్రేడర్స్, శ్రీ రాజరాజేశ్వర రైస్ అండ్ ఆయిల్ మిల్లుకు 2023-24 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి కస్టమ్ మిల్లింగ్ కోసం ప్రభుత్వం 20,538.80 క్వింటాళ్ల ధాన్యాన్ని కేటాయించింది.



2లో

డీజిల్ రాజా... తమ్ముడూ ఆజా!

రండి.. రండి... పంచుకుందాం!

రంగస్థలంలో కదులుతున్న పావులు

అష్టదిగ్బంధన వ్యూహంలో మరో మలుపు

2లో

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త: కరీంనగర్ నగరపాలక సంస్థలో డీజిల్ పంపకాల వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారుతోంది. ఇప్పటికే వివిధ ఆరోపణలతో ప్రాధాన్యం సంతరించుకున్న ఈ వ్యవహారంలో తాజాగా చోటుచేసుకుంటున్న పరిణామాలు పలు అనుమానాలకు తావిస్తున్నాయి. అధికారుల బదిలీలు, బాధ్యతల మార్పులు, తెరవెనుక జరుగుతున్న మంతనాలు ఇలా ఒక్కో పరిణామం కొత్త ప్రశ్నలను లేవనెత్తుతోంది. అసలు తెరవెనుక ఏం జరుగుతోంది? ఎవరి ప్రయోజనాల కోసం వ్యూహాలు మారుతున్నాయి? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.



డీజిల్ రాజా... తమ్ముడూ ఆజా!

రండి.. రండి... పంచుకుందాం!

రంగస్థలంలో కదులుతున్న పావులు

అష్టదిగ్బంధన వ్యూహంలో మరో మలుపు

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త: కరీంనగర్ నగరపాలక సంస్థలో డీజిల్ పంపకాల వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారుతోంది. ఇప్పటికే వివిధ ఆరోపణలతో ప్రాధాన్యం సంతరించుకున్న ఈ వ్యవహారంలో తాజాగా చోటుచేసుకుంటున్న పరిణామాలు పలు అనుమానాలకు తావిస్తున్నాయి. అధికారుల బదిలీలు, బాధ్యతల మార్పులు, తెరవెనుక జరుగుతున్న మంతనాలు ఇలా ఒక్కో పరిణామం కొత్త ప్రశ్నలను లేవనెత్తుతోంది. అసలు తెరవెనుక ఏం జరుగుతోంది? ఎవరి ప్రయోజనాల కోసం వ్యూహాలు మారుతున్నాయి? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

పెద్ద అడ్డంకి తొలగిందా?

కార్పొరేషన్‌లో హెల్త్ ఆఫీసర్ వెళ్లిపోవడంతో కొందరికి మార్గం సుగమమైందన్న చర్చలు వినిపిస్తున్నాయి. ఇంతకాలం కొన్ని వ్యవహారాలకు అడ్డంకిగా ఉన్నారని భావించిన కొందరు అధికారులు వెళ్లిపోవడంతో ఇక తమకు ఎదురుండదనే ధీమా కొందరిలో కనిపిస్తోందన్న ప్రచారం సాగుతోంది. అయితే ఈ వాదనల్లో వాస్తవమెంత? అధికారి నిష్క్రమణకు, డీజిల్ పంపకాల వ్యవహారానికి ఏమైనా సంబంధం ఉందా? అన్న ప్రశ్నలకు అధికారిక స్పష్టత రావాల్సి ఉంది.

రండి.. రండి... పంచుకుందాం!

డీజిల్ కేటాయింపులు, వినియోగం, సంబంధిత ఖర్చుల లెక్కలపై పారదర్శకత ఎంత ఉందన్నదే కార్పొరేషన్ వ్యాప్తంగా వస్తున్న కీలక ప్రశ్నలుగా ఉన్నాయి. ప్రజాధనంతో జరిగే ప్రతి ఖర్చుకూ లెక్క ఉండాలి, ఎవరు ఎంత డీజిల్ వినియోగించారు, ఏ అవసరానికి కేటాయించారు, వాహనాల వినియోగానికి, ఇంధన ఖర్చులకు మధ్య పొంతన ఉందా అనే అంశాలపై సమగ్ర పరిశీలన జరిగితేనే అనుమానాలకు తెరపడుతుందనేది కాదనలనే సత్యం.



రంగస్థలంలో కదులుతున్న పావులు

డీజిల్ పంపకాలపై అభ్యంతరాలు వ్యక్తం చేసే అధికారులు ఇంకా ఇద్దరు ఉన్నారనే ప్రచారం నేపథ్యంలో, వారిని చుట్టూ పరిణామాలు ఎలా మారనున్నాయన్నది చర్చగా మారింది. సంబంధిత అధికారుల బాధ్యతలు, నిర్ణయాలు, భవిష్యత్ పరిణామాలపై రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే వ్యక్తులపై ఆరోపణలను నిర్ధారిత వాస్తవాలుగా పరిగణించలేమన్నది వాస్తవమే అయినా, తెరవెనుక నిజంగా ఎలాంటి వ్యూహాలు అమలవుతున్నాయో అధికారిక రికార్డులు, నిర్ణయాలే తేల్చాల్సి ఉంది.

అష్టదిగ్బంధన వ్యూహంలో మరో మలుపు

ఒకవైపు డీజిల్ వ్యవహారంపై చర్చలు కొనసాగుతుండగా, మరోవైపు కార్పొరేషన్‌లో చోటుచేసుకుంటున్న మార్పులు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఇంధన కేటాయింపులు, వినియోగ రికార్డులు, బిల్లులు, వాహనాల లాగ్‌బుక్స్‌ను సమగ్రంగా పరిశీలిస్తేనే అసలు చిత్రం బయటపడే అవకాశం ఉంది. ప్రజాధన వినియోగంలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉంది. ఆరోపణలు నిజమైతే బాధ్యులెవరో తేల్చి చర్యలు తీసుకోవాల్సి ఉంది. అవి నిరాధారమైతే అనుమానాలకు తెరదించి, డీజిల్ వ్యవహారంలో తెరవెనుక నడుస్తున్న అసలు కథ ఏమిటన్నది తేలాలంటే సమగ్ర విచారణ, స్పష్టమైన లెక్కల వెల్లడే మార్గం అనే విషయం అధికారులు గుర్తించి వెల్లడి చేయాలని నగరవాసులు కోరుకుంటున్నారు.

బండి సంజయ్ భవానీ దీక్ష షురూ..

మహాశక్తి ఆలయంలో మాలాధారణ..

11 రోజులపాటు దీక్షలో కొనసాగనున్న కేంద్ర మంత్రి.

దసరా వరకు ఆలయంలో అమ్మవారి సేవలోనే తరించనున్న బండి

భవానీ మలాధారణ భక్తులతో సందడిగా మారిని మహాశక్తి ఆలయం.

ఆలయంలోనే ఉంటూ నవరాత్రి ఉత్సవాలను స్వయంగా పర్యవేక్షిస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్, ప్రభాత వార్త : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ భవానీ దీక్ష చేపట్టారు. కరీంనగర్ లోని శ్రీ మహాశక్తి అమ్మవారి ఆలయంలో వేద పండితుల ఆశీర్వచనాల మధ్య మాలాధారణ గావించి ఎర్రని వస్త్రాలు ధరించి అమ్మవారి దీక్ష చేపట్టారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 11 రోజుల పాటు బండి సంజయ్ దీక్షలో కొనసాగనున్నారు. ఈ 11 రోజులు పూర్తిగా ఆలయంలోనే ఉంటూ అమ్మవారి సేవలో తరించనున్నారు. వివిధ సమస్యల నిమిత్తం కేంద్ర మంత్రిని కలిసేందుకు వచ్చే వారందరినీ ఆలయ ఆవరణలోనే కలుసుకుంటారు. అందుకోసం ప్రత్యేకంగా ఒక టెంట్ ఏర్పాటు చేశారు. మరోవైపు దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శ్రీ మహాశక్తి ఆలయాన్ని అందంగా ముస్తాబు చేశారు. ఆలయ పరిసరాలన్నింటినీ దీప కాంతులతో నింపేశారు. ఆలయ ఆవరణలో ప్రత్యేక నిర్వహించనున్న ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈనెల 11 నుండి మహాశక్తి అమ్మవారు రోజుకో పూజ అందుకోనున్నారు. భారీ ఏర్పాట్ల నేపత్యంలో ఉమ్మడి కరీంనగర్ సహా వివిధ జిల్లాల ప్రజల అడుగులన్నీ కరీంనగర్ లోని మహాశక్తి అమ్మవారి ఆలయంవైపే పడుతున్నాయి. ఈరోజు శుక్రవారం కావడంతో భవానీ దీక్షాధారులు, భక్తులతో శ్రీ మహాశక్తి అమ్మవారి ఆలయం సందడిగా మారింది. దసరా నవరాత్రి ఉత్సవాల నిర్వహణలో కర్త, కర్మ, క్రియలా అన్నీ తానై వ్యవహరిస్తూ భక్తులకు ఏ చిన్న ఇబ్బంది లేకుండా అమ్మవార్లను ప్రశాంతమైన వాతావరణంలో మనస్ఫూర్తిగా దర్శించుకునేలా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సకల సౌకర్యాలు కల్పించారు. అంతే కాకుండా భవానీ మాలాధారణ చేసిన దీక్షాపరులకు భోజన, పూజా వసతులను కల్పించారు. దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవార్లను దర్శించుకునే భక్తులందరికీ ఉచితంగా ప్రసాదాలను అందజేయనున్నారు. భవానీ మాలాధారులుసహా అమ్మవారిని దర్శించుకునే ప్రతి ఒక్కరికీ అల్పాహారంతోపాటు మధ్యాహ్న భోజన సౌకర్యాలను కల్పిస్తున్నారు. ప్రతిరోజు 5 నుండి 10 వేల మంది భక్తులకు భోజన, అల్పాహారాలను అందజేసేలా ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు.16 ఏళ్ల క్రితం శ్రీమహాశక్తి ఆలయం ప్రతిష్ఠించారు. తొలిరోజుల్లో బండి సంజయ్ కుమార్ కుటుంబ సభ్యులతోపాలు కొద్ది మంది మాత్రమే నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భవానీ మాలను ధరించి దీక్ష తీసుకునే వారు. ఈ 16 ఏళ్లలో ఊహించని రీతిలో భవానీ దీక్షాపరుల సంఖ్య ఎక్కువైంది. గత రెండేళ్లలో దుర్గామాల వేసుకునే యువకుల సంఖ్య వేలల్లో ఉంది. అమ్మవారికి ఇష్టమైన ఎరుపు రంగు వస్త్రాలతో దీక్ష ధరించి అమ్మవారిని కొలుస్తున్నారు. దుర్గామాత దీక్షాపరులతో ఈ పుణ్యక్షేత్రం దసరా నవరాత్రి ఉత్సవాల్లో సందడిగా మారబోతోంది. 108 రోజుల దీక్ష.. మండల దీక్ష.. నవరాత్రి దీక్ష.. ఎన్ని రోజులు దీక్ష చేసినా లక్ష్యం ఒక్కటే.. అమ్మవారి ఆశీస్సులు పొందాలి.. అమ్మను నమ్ముకుని ముందుకు సాగాలి." అన్నదే భక్తుల సంకల్పంగా మారింది.



బీజేపీ పాలనపై బీఆర్ఎస్ ధ్వజం

ఎనిమిది నెలల్లో అభివృద్ధి శూన్యం.. ప్రచార ఆర్భాటమే సర్వస్వం

స్మార్ట్‌సిటీ నిధులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త: కరీంనగర్ నగరపాలక సంస్థలో బీజేపీ పాలకవర్గం ఎనిమిది నెలల పాలనలో సాధించిందేమీ లేదని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. కేంద్ర మంత్రి పదవి ఉన్నప్పటికీ నగరానికి తీసుకొచ్చిన నిధులు, చేపట్టిన అభివృద్ధి పనులపై బండి సంజయ్ శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నక్షత్ర హోటల్‌లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్లా హరిశంకర్, మాజీ మేయర్ సర్దార్ రవిందర్ సింగ్ బీజేపీ పాలనపై విమర్శలు గుప్పించారు. యువత చేరికలతో బీఆర్ఎస్‌లో జోష్‌మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నాయకత్వంపై నమ్మకంతో కిసాన్‌నగర్‌కు చెందిన సుమారు 150 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారని నేతలు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన అభివృద్ధి పనులకు తామే నిధులు తెచ్చినట్లు బీజేపీ నాయకులు ప్రచారం చేసుకుంటున్నారని ఆరోపించారు.స్మార్ట్‌సిటీ నిధులపై సవాల్‌స్మార్ట్‌సిటీ ప్రాజెక్టు నిధుల విషయంలో బండి సంజయ్ వాస్తవాలను ప్రజలకు వివరించాలని మాజీ మేయర్ రవిందర్ సింగ్ డిమాండ్ చేశారు. దుర్గామాత సాక్షిగా ప్రమాణం చేయడానికి సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. నగర సమస్యలను పరిష్కరించడంలో పాలకులు విఫలమయ్యారని విమర్శించారు.గంగులపై విమర్శలు మానుకోవాలినాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గంగుల కమలాకర్‌పై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని బీఆర్ఎస్ నేతలు హెచ్చరించారు. పార్టీలు మారుతూ రాజకీయ ప్రయోజనాలు పొందుతున్న నాయకులు ఇతరులను విమర్శించడం విడ్డూరమని వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి నుంచి బతుకమ్మ పూల జాతర..

తొలి రోజు ఎంగిలిపూల బతుకమ్మ సంబురం.

పూలనే భగవంతునిగా పూజించే పల్లె వేడుక.

సద్దుల బతుకమ్మ వరకు ప్రతిరోజూ అంబరాన్నంటే సంబురాలు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: సంస్కృతి సాంప్రదాయాలకు, ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తున్న బతుకమ్మ సంబురాలు పెద్దరామావాస్య శనివారం నుంచి ప్రారంభమవుతున్నాయి. తొలి రోజు ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను ఊరురా సంబురంగా నిర్వహిస్తారు. పూలనే భగవంతునిగా పూజించే ప్రత్యేకమైన సంబురాలు మన తెలంగాణ పల్లె ప్రాంతాలకే సొంతం. ఎంగిలిపూల బతుకమ్మ నుంచి ప్రారంభమయ్యే పూల జాతర తొమ్మిది రోజులపాటు ఊరూరా ఉప్పొంగే ఉత్సాహంతో నిర్వహించి చివరి రోజు సద్దుల బతుకమ్మ సంబురాలతో నిలుస్తాయి. తెలంగాణకే సొంతమైన బతుకమ్మ పూల సంబురాల్లో ఊరువాడ ప్రతి ప్రాంతంలోని ఆడపడుచులంతా కలిసిమెలిసి ఐక్యతతో పూల పండుగలో భాగస్వాములు అవుతారు. తొలి రోజు ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలను అంబరాన్నంటేలా జరుగుతాయి. పూలనే భగవంతునిగా భావించి ప్రకృతిలోని పలు రకాల పూలతో సంబురాలు నిర్వహించే వేడుకలు మన తెలంగాణ ప్రాంతానికే సొంతం అవుతున్నాయి. ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమయ్యే వేడుకలో ప్రతిరోజూ తీరొక్కపూలతో బతుకమ్మలను పేర్చి చప్పట్లు తాళాలతో కోలాటం నృత్యాలతో ఆడి పాడి నైవేద్యాలను ఒకరికొకరు పంచుకుంటూ జరిపే వేడుకలు సద్దుల బతుకమ్మ పర్వదిన సంబురాలతో ముగుస్తాయి. ఆడపడుచులను ఏక తాటిపైకి తీసుకొని వచ్చి ప్రకృతిని, చెరువులను రక్షించాలన్న సందేశాన్ని బతుకమ్మ సంబురాలు ప్రతి ఒక్కరినీ చైతన్యం చేస్తున్నాయి. బతుకమ్మ సంబురాలలో తంగేడు, గునుగు, కట్ల, గుమ్మడి, బంతి, చేమంతి, సీత జడ తదితర పూలతో బతుకమ్మలను పేర్చి ఆ బతుకమ్మల చుట్టూ చప్పట్లు తాళాలతో జానపద పాటలతో వలయాకారంలో తిరుగుతూ చేసే నృత్యాలు మహిళల్లో ఉత్సాహాన్ని నింపుతాయి. ప్రాచీన కాలం నుంచి వారసత్వంగా వచ్చిన జానపద పాటలు సామాజిక గమనాన్ని ప్రతిబింబిస్తాయి. తొమ్మిది రోజులపాటు నిర్వహించే బతుకమ్మ వేడుకలలో తయారుచేసే తీరొక్క రకాల నైవేద్యాలు సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాయి. ఔషధ గుణాలు ఉన్న పూలను నిమజ్జనం చేయడం ద్వారా చెరువులన్నీ కాలుష్య రహితంగా అందరికీ ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాయి. ఉమ్మడి జిల్లాలోని అన్ని గ్రామీణ ప్రాంతాలలో బతుకమ్మ సంబరాలను హోరెత్తెలా నిర్వహించేందుకు ఆడపడుచులు సన్నాహాలు పూర్తి చేశారు. సుదూర ప్రాంతాలలో ఉన్న పెళ్లయిన ఆడపడుచులు బతుకమ్మ వేడుకల్లో, దసరా ఉత్సవాలలో పాల్గొనేందుకు తమ సొంత ఇంటికి చేరుకుని తమ తమ ప్రాంతంలో ఉన్న మహిళలతో కలిసి పూల సంబరాన్ని నిర్వహించేందుకు సంపూర్ణ ఏర్పాట్లు చేశారు.

రూ. 5.80 కోట్ల ప్రభుత్వ ధాన్యం స్వాహా...!

హుజూరాబాద్ రాజరాజేశ్వర రైస్ మిల్లులో భారీ గోల్‌మాల్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) కింద ప్రభుత్వం అప్పగించిన కోట్లాది రూపాయల విలువైన ధాన్యాన్ని స్వాహా చేసిన రైస్ మిల్లు యజమానులపై హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ప్రభుత్వ ఖజానాకు సుమారు రూ. 5.80 కోట్ల మేర గండికొట్టిన ఈ వ్యవహారంలో పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం. రజనీకాంత్ ఫిర్యాదు మేరకు పోలీసులు చర్యలు చేపట్టారు. వివరాల్లోకి వెళితే... హుజురాబాద్‌కు చెందిన ఎం/ఎస్ వినాయక ట్రేడర్స్, శ్రీ రాజరాజేశ్వర రైస్ అండ్ ఆయిల్ మిల్లుకు 2023-24 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి కస్టమ్ మిల్లింగ్ కోసం ప్రభుత్వం 20,538.80 క్వింటాళ్ల ధాన్యాన్ని కేటాయించింది. అయితే, జూలై 9వ తేదీన (09.07.2026) అధికారులు సదరు మిల్లులో తనిఖీలు నిర్వహించగా భారీ అవకతవకలు వెలుగుచూశాయి. మిల్లులో ఉండాల్సిన ప్రభుత్వ ధాన్యం గానీ, మిల్లింగ్ చేసిన బియ్యం గానీ అధికారులకు కనిపించలేదు. **రికార్డులను పరిశీలించగా...** మొత్తం కేటాయించిన ధాన్యంలో 17,976.34 క్వింటాళ్ల ధాన్యం కొరత ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ ధాన్యం విలువ 25 శాతం పెనాల్టీతో కలుపుకుని ఏకంగా రూ. 5,80,19,311 ఉంటుందని అధికారులు నిర్ధారించారు. ఇంత పెద్ద మొత్తంలో ధాన్యం కొరతపై మిల్లు యజమానులను ప్రశ్నించగా, వారి నుంచి ఎలాంటి సంతృప్తికరమైన సమాధానం రాలేదు. దీంతో ప్రభుత్వ ధాన్యాన్ని అక్రమంగా పక్కదారి పట్టించి ఖజానాకు భారీ నష్టం కలిగించారని నిర్ధారించిన కరీంనగర్ టిజిఎస్సి ఎస్సి ఎల్ జిల్లా మేనేజర్ రజనీకాంత్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా ప్రభుత్వ ధాన్యాన్ని స్వాహా చేసిన మిల్లు బాధ్యులు నర్ల రాజేందర్‌ను ఏ 1 గా, నర్ల శోభను ఏ 2గా చేర్చుతూ హుజూరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు.

పేరు మార్పు ..నా పేరు గంగాధరి లత, భర్త నగేష్, ఇంటి నంబర్: 559, తుంగూర్ గ్రామం, బీర్పూర్ మండలం, జగిత్యాల జిల్లా. నా పేరును ఇకపై గంగాధరి అనుష భర్త గంగాధరి నగేష్‌గా మార్చుకున్నాను. ఇకముందు అన్ని రికార్డులలో నన్ను గంగాధరి అనుష గానే గుర్తించవలసిందిగా మనవి.

బతుకమ్మ ఏర్పాట్లపై

భగ్గుమన్న గులాబీ గళం...

నగరపాలక సంస్థ ముట్టడికి యత్నం పోలీసులతో తోపులాట

పలువురు బీఆర్ఎస్ నాయకులకు గాయాలు

ఉత్సవాల ఏర్పాట్లపై గులాబీ శ్రేణుల నిరసన.

కరీంనగర్, ప్రభాతవార్త : బతుకమ్మ, దసరా ఉత్సవాల నిర్వహణ కరీంనగర్ లో రాజకీయ వేడికి దారితీసింది. పండుగలు సమీపిస్తున్నా నగరంలో ఆశించిన స్థాయిలో ఏర్పాట్లు కనిపించడం లేదంటూ బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరపాలక సంస్థ కార్యాలయ ముట్టడికి యత్నించడంతో పోలీసులకు, ఆందోళనకారులకు మధ్య తోపులాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో పలువురు బీఆర్ఎస్ నాయకులు గాయపడినట్లు తెలిసింది. అనంతరం పోలీసులు ఆందోళనకారులను అదుపులోకి తీసుకుని పోలీస్ శిక్షణ కళాశాలకు తరలించారు.

ఏర్పాట్లలో నిర్లక్ష్యమంటూ ఆగ్రహం

బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్లా హరిశంకర్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు నగరపాలక సంస్థ కార్యాలయం వద్దకు చేరుకుని నిరసన తెలిపారు. బతుకమ్మ పండుగకు ముందస్తు ఏర్పాట్లు చేయడంలో అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగడం లేదని, పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా లేదని విమర్శించారు. బతుకమ్మ ఆడే ప్రదేశాల్లోనూ అవసరమైన సదుపాయాలు కల్పించలేదని మండిపడ్డారు.పండుగల తేదీలు ముందుగానే తెలిసినా చివరి నిమిషంలో పనులు చేపట్టడం ఏమిటని ప్రశ్నించారు. మహిళలు రాత్రివేళ బతుకమ్మ వేడుకల్లో పాల్గొనే సమయంలో ఇబ్బందులు పడకుండా వీధి దీపాలకు మరమ్మతులు చేయాలని, అవసరమైన చోట అదనపు దీపాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

ముట్టడికి యత్నం తోపులాట

నగరపాలక సంస్థ అధికారుల తీరును నిరసిస్తూ నాయకులు కార్యాలయ ముట్టడికి యత్నించారు. ఈ క్రమంలో పోలీసులు వారిని అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. కొందరు కిందపడటంతో గాయాలయ్యాయి. పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు పోలీసులు ఆందోళన కారులను అదుపులోకి తీసుకుని పోలీస్ శిక్షణ కళాశాలకు తరలించారు. ఈ ఘటనతో కార్యాలయం పరిసరాల్లో కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది.



రూ.2.80 కోట్లతో ఉత్సవాలకు ఏర్పాట్లు

మరోవైపు, బతుకమ్మ, దసరా, దేవీ నవరాత్రి ఉత్సవాలను ఈ నెల 10 నుంచి 20వ తేదీ వరకు ఘనంగా నిర్వహించేందుకు నగరపాలక సంస్థ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇందుకోసం రూ.2.80 కోట్ల అంచనా వ్యయంతో ఏర్పాట్లు చేపట్టినట్లు ప్రకటించారు. నగరంలోని 66 డివిజన్లలో బతుకమ్మ ఆడే ప్రదేశాలు, నిమజ్జన ప్రాంతాల్లో సదుపాయాలు కల్పించడం తో పాటు అంబేడ్కర్ స్టేడియంలో దసరా వేడుకలకు ఏర్పాట్లు చేస్తున్నారు. విద్యుత్ దీపాలు, తాగునీరు, పారిశుద్ధం, వేదికలు, ధ్వని వ్యవస్థలు, జనరేటర్లు, బారికేడ్లు, మహిళల భద్రతకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు. పండుగ ప్రారంభానికి మూడు రోజుల ముందే పనులన్నీ పూర్తి చేయాలని సమీక్షలో ఆదేశాలు జారీ చేశారు.

కలెక్టర్ జోక్యం చేసుకోవాలి

బతుకమ్మ, దసరా ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. మూడు రోజుల్లోగా వీధి దీపాలు, పారిశుద్ధం, బతుకమ్మ ప్రదేశాలు, నిమజ్జన ప్రాంతాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పండుగలను రాజకీయాలకు అతీతంగా ఘనంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రభుత్వంతోపాటు నగరపాలక సంస్థపై ఉందని పేర్కొన్నారు.ఈ ఆందోళనలో మాజీ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్‌గౌడ్, పలువురు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఒకవైపు ఉత్సవాల కోసం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని నగరపాలక సంస్థ చెబుతుండగా, మరోవైపు క్షేత్రస్థాయిలో సౌకర్యాలు కొరవడ్డాయని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో పండుగలు ప్రారంభమయ్యేలోగా పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడటం అధికారులకు సవాలుగా మారింది.

ప్రజల సౌకర్యార్థం

మెడికల్ కళాశాలలు ఏర్పాటు

గత ప్రభుత్వంలో నూతన జిల్లాల ఏర్పాటుతో పరిపాలన సౌలభ్యం

హామీలు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం. మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: గత ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం కోసమే మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేసిందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మాజీమంత్రి వర్యులు,బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జగిత్యాల జిల్లా పరిషత్ తొలి చైర్పర్సన్ దావా వసంత సురేష్ తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ..కేసీఆర్ పరిపాలన సౌలభ్యం కోసం పది జిల్లాలను 33 జిల్లాలుగా ఏర్పాటు చేశారు. గురుకుల పాఠశాలు, వైద్య విద్యకు ప్రాధాన్యత ఇచ్చారు.జగిత్యాల జిల్లాతో ఏర్పాటు అయిన అన్ని జిల్లాల్లోని మెడికల్ కళాశాలల భవనాలు పూర్తి అయిన జగిత్యాల మెడికల్ కళాశాల భవన మాత్రం పూర్తి చేయలేదు.అభివృద్ధి కోసం పార్టీ మారిన అని చెప్పుకునే ఎమ్మెల్యే .ఐదేళ్లు గడుస్తున్న ఎందుకు మెడికల్ కళాశాల భవనాలు పూర్తి చేయలేదు అని నిలదీశారు.కనీస వసతులు కరువై విద్యార్థులు సమ్మె చేయడం చేతగాని తనానికి నిదర్శనం.ఇప్పటికైన మంత్రులు ఇచిన హామీ మేరకు మెడికల్ కళాశాల భవనాలు డిసెంబర్ 15 లోగా పూర్తి చేయాలనీ డిమాండ్ చేశారు.ఈ నెల 12 నిర్వహించే దశాబ్ద ఉత్సవాల్లో తెలంగాణ ఉద్యమ కారులు, జేఏసి కవులు, కళాకారులను సన్మానించనున్నాం. ప్రాణహిత నది జలాలు వృధా గ పోతున్నా కెసిఆర్ కు ఎక్కడ పేరు వస్తాథో అని కన్నెపల్లి నుండి నీటిని ఎత్తిపోయ లేదు.అందుబాటులో ఉన్న విద్యుత్ ఉత్పత్తిని, నీటిని ఎత్తిపోసే అవకాశాలను వినియోగించుకోకుండా, విద్యుత్ సరఫర చేయకుండా ఎమ్మెల్యే విద్యుత్ ను పొదుపుగా వాడాలని అనడం హాస్యాస్పదం.నీటిని ఎతిపోసే అవకాశం ఉన్న ఎత్తిపోయకుండా విద్యుత్ భారం వేయడం రేవంత్ రెడ్డి అసమర్థ పాలనకు ఉదాహరణ.. విద్యుత్ సరఫరా 12 గంటలు అని చెప్పి 6 గంటలు కూడా సరఫరా చేయడం ఇవ్వడం లేదు..రాష్ట్రంలో కరెంట్ కోతలతో రేవంత్ రెడ్డి తెలుగు దేశం చంద్ర బాబు నాయుడు పాలన తీసుకువచ్చారు.ఎస్ ఆర్ ఎస్ పి నుండి 6 టి ఎం సి ల నీటిని విడుదల చేయాలి..పంటలు పండటానికి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా ఏర్పాటు దశాబ్ద ఉత్సవాల్లో కవులు, కళారులు, జే ఏ సి నాయకులు దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలి అని పిలుపునిచ్చారు.జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యా సాగర్ రావు మాట్లాడుతూ..పార్టీ ఆదేశాల మేరకు ఈ నెల 12న జిల్లాల ఏర్పాటు దశాబ్ద ఉత్సవాలు నిర్వహించనున్నాం.పాత బస్టాండ్ నుండి అంగడి బజార్ వరకు ర్యాలీ నిర్వహించనున్నాం.తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జేఏసీ నాయకులు, కవులు, కళాకారులను సన్మానించనున్నాం..జగిత్యాల జిల్లా నలుమూల నుండి వేలాది మంది తరలి రావాలని పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా పరిషత్ తొలి చైర్పర్సన్ దావా వసంత మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ జిల్లాలు ఏర్పాటు చేసి దశాబ్ద కాలం అవుతుంది.పరిపాలన సౌలభ్యం కోసం కెసిఆర్ జగిత్యాల జిల్లా ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.ఉమ్మడి రాష్ట్రంలో వైద్య విద్య అందని ద్రాక్షగా మారితే కేసీఆర్ జిల్లాకో మెడికల్ కళాశాల ఏర్పాటు చేశారు.మెడికల్ కళాశాల భవన నిర్మాణం మూడేళ్ల గడుస్తున్న భవనాలు పూర్తి చేయలేదు. .రేవంత్ రెడ్డి అసమర్థ పాలనతో విద్యార్థులు పడుతున్నారు.జగిత్యాల్ ఎమ్మెల్యే స్వయాన డాక్టర్ అయి ఉండి కూడా కనీసం విద్యార్థులను పరామర్శించలేదు.జగిత్యాల జిల్లా ఏర్పాటు చేసి, దశాబ్ద కాలం గడుస్తున్న నేపథ్యంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరుతున్నాం.కార్యక్రమంలో హరిచరణ్ రావు, వెంకటేశ్వర రావు, దేవేందర్ నాయక్, పోళ్కం మల్లేశం, గంగారెడ్డి, కళ్యేపల్లి దుర్గయ్య, తాటిపర్తి దేవేందర్ రెడ్డి,గాజుల రాజేందర్, ధర రమేష్ బాబు, చందా రాధాకిషన్, శీలం సురేందర్, చేపూరి సుభాష్, శ్రీరామ్ గంగాధర్,గాజుల శ్రీనివాస్, మల్లా రెడ్డి, మామిడిపల్లి మహిపాల్, ధర్మయ్య పాల్గొన్నారు.



నేరాలు-దారుణాలు



చిన్నారులకు బాలామృతం ఎక్స్ పంపిణీ

ఓదెల ప్రభాతవార్త. ఓదెల మండల కేంద్రంలో పిట్టల ఎల్లయ్యపల్లె గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఈరోజు చిన్నారులకు బాలామృతం ఎక్స్‌ను పంపిణీ చేశారు. మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు పిట్టల రవికుమార్ చిన్నారులకు బాలామృతం ఎక్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అమూల్య, అంగన్వాడీ టీచర్ మోనిక, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారంపై అంగన్వాడీ కేంద్రాల ద్వారా తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఈ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.



పెద్దపల్లి జిల్లా జవాన్ రమాకాంత్ మృతి..

అధికారిక లాంచనాలతో జవాన్ అంత్యక్రియలు

జూలపల్లి,ప్రభాతవార్త పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం వడుకపూర్ గ్రామానికి చెందిన సీఆర్పీఎఫ్ జవాన్ మొగురం రమాకాంత్ ములుగు జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద వివరాలు: ములుగు జిల్లా గోవిందరావుపేట ఎంపీడీఓ కార్యాలయంలో విధుల నిమిత్తం వెళ్తుండగా సీఆర్పీఎఫ్ సిబ్బంది ప్రయాణిస్తున్న వాహనాన్ని వెనుక నుంచి లారీ ఢీకొట్టింది. 39వ బెటాలియన్ సిఆర్పిఎఫ్ సిబ్బంది ప్రయాణిస్తున్న ఈ వాహన ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా, జవాన్ రమాకాంత్ మృతి చెందారు.ఆయన ఆకస్మాత్ మరణంతో స్వగ్రామం వడుకపూర్‌లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు:

ప్రభుత్వ, శాఖపరమైన అధికారిక లాంఛనాలతో రమాకాంత్ అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ ఎల్.వెంకట కృష్ణయ్య,ఎస్ఐ కేపీ రెడ్డి,జూలపల్లి ఎస్ఐ బి.మల్లేశ్, హెచ్‌సీ ఏ.శ్రీనివాస్,పీసీలు ఎం.పవన్ కుమార్,ఎం.మనోహర్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

పట్టణంలోని రైసింగ్, గ్లోబల్ హైట్స్, నవజ్యోతి, కేరళ హైస్కూల్లలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే విశిష్టమైన పండుగ అని, వివిధ రకాల పూలను పేర్చి ప్రకృతిని ఆరాధించడం ఈ పండుగ ప్రత్యేకత అని వివరించారు. విద్యార్థులకు బతుకమ్మ పండుగ చరిత్ర, ప్రాముఖ్యత, గొప్పతనాన్ని తెలియజేశారు. రంగు రంగుల పూలను గౌరీ దేవతా రూపం లో బతుకమ్మను పేర్చి విద్యార్థులు, ఉపాధ్యాయులు చుట్టూ తిరుగుతూ సంతోషంగా, ఆహ్లాదకరమైన వాతావరణం లో బతుకమ్మ ను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కుడేల్ రాజేంద్ర



ప్రసాద్,ప్రిన్సిపాల్ కుడేల్ నిఖిత, గట్ల ప్రకాష్, లక్షి మ్మ, సుజాత సుకుమారన్, పాఠశాల ప్రిన్సిపల్ సెలెన్ బారి, ఎంఏ. బారీ, డైరెక్టర్లు, పాఠశాలల నిర్వాహకులు పాల్గొన్నారు.

కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ విజ్ఞప్తికి స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ఎస్సారెస్పీ నుంచి నీటి విడుదలకు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు ఆదేశాలు

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల నియోజకవర్గంతో పాటు జగిత్యాల జిల్లా రైతులు తమ పంటలకు సాగునీరు విడుదల చేయాలని పలుమార్లు ఎమ్మెల్యే డా. సంజయ్ కల్వకుంట్ల గారికి విజ్ఞప్తి చేశారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలిసి, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి పంటలకు సాగునీరు విడుదల చేయాలని కోరారు. ఎమ్మెల్యే విజ్ఞప్తికి స్పందించిన మంత్రి, ఇరిగేషన్ ఈఎన్సి నీటిని విడుదల చేయాలని ఆదేశించారు.ఎమ్మెల్యే డా. సంజయ్ కల్వకుంట్ల, ఇరిగేషన్ శాఖ ఈ ఎన్ సి రమేష్ మాట్లాడి త్వరితగతిన నీటి విడుదలకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.



ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనికీ

సాధారణ ప్రసవాలకే మొగ్గు చూపాలి

జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి

.కోరుట్ల, ప్రభాతవార్త :

ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత ఇస్తామని అన్ని రకాల సేవలకు సిబ్బంది సిద్ధంగా ఉన్నారని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం కోరుట్ల ప్రభుత్వ ఆస్పత్రికి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. గర్భిణీ మహిళల కు సేవలు ఏవిదంగా అందుతున్నాయని, వారికి ఎలాంటి ఇబ్బంది కలిగిన తమను సంప్రదించాలని సూచించారు. గర్భిణీ స్త్రీలను ఆడిగి వారి సమస్యలపై ఆరా తీశారు.తల్లి పిల్లల ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు.కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆశవర్కర్, ఏ ఎన్ ఎం , సూపర్ వైసర్ ల పనితీరు గురించి తెలుసుకున్నారు. మహిళలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు కుడా నిర్వహిస్తామని తెలిపారు. గర్భిణీ స్త్రీలను,ప్రసవాలు జరిగిన వారిని కలిసి



వసతుల గురించి ఆరాతీశారు. సమీక్ష సమావేశం నిర్వహించి అనంతరం అన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఏరియా ఆసుపత్రి సూపరెండేంట్ సునీత రాణి, వైద్యురాలు చైతన్య సుధ, విజయలక్షి మ్మ వైద్యులు వినోద్, రమేష్, లక్షీ మ్మ, సూపర్వైసర్ లు ధనుంజయ, నాగభూషన్, నరేందర్,రబ్బానీ, రియాజ్, ఇమ్రాన్, ల్యాబ్ సాజిద్ అలీ,, శ్రీధర్, చారి,మిరియం ఏ ఎన్ ఎం లు,ఆశ కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

కోరుట్ల మాజీ మున్సిపల్ చైర్మన్ గండ్ర రాజ నర్సింగరావు 10వ వర్ధంతి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల మాజీ మున్సిపల్ చైర్మన్ గండ్ర రాజ నర్సింగరావు 10వ వర్ధంతి వేడుకలను చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గండ్ర రాజ నర్సింగరావు కోరుట్ల పట్టణ అభివృద్ధికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ప్రజాసేవకు అంకితమైన ఆయన జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



భీమారం మండల ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

విద్యార్థినుల ఆటపాటలతో పాఠశాలల్లో పండుగ శోభ

భీమారం, ప్రభాతవార్త :

భీమారం మండలంలోని వివిధ గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని విద్యార్థులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.విద్యార్థినులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. దీంతో పాఠశాలల ప్రాంగణాలు పూల సోయగాలతో కళకళలాడాయి. బతుకమ్మ పండుగ విశిష్టత, ప్రకృతి పరిరక్షణ, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.విద్యార్థుల్లో మన సంస్కృతి పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు సంప్రదాయాలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో పాఠశాలల్లో ఈ వేడుకలను నిర్వహించారు. ముందస్తు బతుకమ్మ సంబరాలతో ప్రభుత్వ పాఠశాలల్లో



పండుగ వాతావరణం నెలకొంది.

కోరుట్ల వార్త



మాస్టో పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

కథలాపూర్(ప్రభాతవార్త)

, కథలాపూర్ మండల కేంద్రంలోని మాస్టో పాఠశాల ఆధ్వర్యంలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయాలకు ప్రతీక అయిన రంగురంగుల పూలతో బతుకమ్మను అందంగా అలంకరించి, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆటపాటలతో సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాస్టో పాఠశాల కరస్పాండెంట్ ఆకుల రాజేష్, ప్రిన్సిపల్ ఆకుల రంజిత్, డైరెక్టర్ ఆకుల రాజేందర్, ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.



దేవి శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ

కోరుట్ల, ప్రభాతవార్త :

పట్టణంలోని త్రిశక్తి మాత ఆలయంలో నిర్వహించే దేవి శరన్నవరోత్సవాల కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షుడు సుమన్ చేతుల మీదుగా కరపత్రాలను ఆవిష్కరించి అందజేశారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించబడతాయని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

శ్రీ క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రంలో ని శ్రీ క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కుందరపు మహేందర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు మన జీవన విధానం లో బతుకమ్మ వేడుకలు బాగమన్నారు. గౌరమ్మ ను రంగు రంగుల పూలతో అలంకరించి బతుకమ్మ పేర్చి చిన్నారులు ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలోడైరెక్టర్లు ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

బోయిన్ పల్లి ప్రభాత వార్త

తెలంగాణ ఆడపడుచులు అంతా సంబరంగా జరుపుకునే వేడుక. బంధాలను, అనుబంధాలను గుర్తు చేస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే గొప్ప పండుగ బతుకమ్మ అని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్,బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు లెంకల సత్యనారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మర్ల పేట గ్రామ ప్రజలకు,బోయిన్ పల్లి మండల ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలిస్తాం!

అర్హులందరికీ న్యాయం జరిగేలా కృషి
ప్రభుత్వ విప్ విజయరమణారావు వెల్లడి
ఐదుగురితో సమన్వయ కమిటీ ఏర్పాటు చేసుకోవాలని సూచన

సుల్తానాబాద్,ప్రభాతవార్త: అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించేలా ప్రభుత్వం తరఫున చిత్తశుద్ధితో కృషి చేస్తామని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు తెలిపారు. సుల్తానాబాద్ మండలం నర్సయ్యపల్లిలోని డాక్టర్ విజయ ఫంక్షన్ హాల్‌లో గురువారం పెద్దపల్లి నియోజకవర్గ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఇళ్ల స్థలాలు, ఇళ్ల మంజూరు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రం అందజేశారు.

సమష్టి కృషితో పరిష్కారం ....

సమాజానికి, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని విజయరమణారావు పేర్కొన్నారు. ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారమే లక్ష్యంగా యూనియన్లు, సంఘాలకు అతీతంగా ఐదుగురు సభ్యులతో సమన్వయ కార్యాచరణ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కమిటీ ముందుకొస్తే అధికారులతో మాట్లాడి అవసరమైన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

నేడే సుల్తానాబాద్
ప్రీమియర్ లీగ్ ప్రారంభం..

ప్రారంభించనున్న ప్రభుత్వ విప్ విజయ రమణారావు..
రూ.లక్ష ప్రథమ బహుమతి.. రూ.50 వేలు ద్వితీయ బహుమతి..
యువతను ప్రోత్సహించేందుకు బాకం సాయికిరణ్ ప్రత్యేక చొరవ



సుల్తానాబాద్, ప్రభాతవార్త: యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించి, స్థానిక క్రికెట్ క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో నిర్వహిస్తున్న సుల్తానా బాద్ ప్రీమియర్ లీగ్ (ఎస్‌పీఎల్) సీజన్2కు ఏర్పాట్లు పూర్తయ్యాయి. శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పోటీలు ప్రారంభం కానున్నా యి. ప్రారంభోత్సవానికి పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. యువత కోసం ముందడుగుమున్సిపాలిటీలోని ఆరో వార్డు కౌన్సిలర్ బాకం సాయికిరణ్ తన సొంత ఖర్చులతో ఈ టోర్నీని నిర్వహిస్తున్నారు. యువతను క్రీడలవైపు ప్రోత్సహించడంతోపాటు క్రీడాకారులకు తగిన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. టోర్నీలో ప్రథమ బహుమతిగా రూ.లక్ష, ద్వితీయ బహుమతిగా రూ.50 వేల నగదు అందించనున్నారు.ఏర్పాట్లు పూర్తిపోటీల ప్రారంభోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను నిర్వాహకులు పూర్తి చేశారు. కార్యక్రమానికి మండలంలోని సర్పంచులు, ప్రజాప్రతినిధులు, మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల కౌన్సిలర్లు హాజరుకావాలని నిర్వాహకులు ఆహ్వానించారు. ఎస్‌పీఎల్ నిర్వాహకులు సందీప్ తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త మండలంలోని గంగారం గ్రామపంచాయతీ ఉషన్న పల్లి గ్రామానికి చెందిన అనుముల రాధమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది మృతురాలి కుటుంబానికి అదే గ్రామానికి చెందిన మారుతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం 50 కిలోల బియ్యం అందజేశారు ఈ కార్యక్రమంలో యూత్ ప్రెసిడెంట్ అనుముల యాదగిరి వైస్ ప్రెసిడెంట్ ముస్కు రామకృష్ణ ముసుకు తిరుపతి లు స్థానికులు పాల్గొన్నారు





ప్రభుత్వ భూముల గుర్తింపునకు చర్యలు

సుల్తానాబాద్, ఓదెల మండలాలతో పోలిస్తే పెద్దపల్లి పట్టణ పరిసర ప్రాంతాల్లో స్థలాల లభ్యత కొంత క్లిష్టంగా ఉందన్నారు. అయినప్పటికీ అనువైన ప్రభుత్వ భూములను గుర్తించేందుకు అధికారులు ప్రయత్నిస్తు న్నారని వివరించారు. నియోజకవర్గ పరిధిలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి, వాటి సర్వే నంబర్లను తన దృష్టికి తీసుకురావాలని జర్నలిస్టులకు సూచించారు. అధికారులతో సమన్వయం చేసుకుంటూ అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో పెద్దపల్లి నియోజకవర్గంలోని జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు, వివిధ మండలాలకు చెందిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



అంగన్వాడీ కేంద్రంలో
ఘనంగా చిన్నారి జన్మదిన వేడుకలు

చిన్నారులకు కుర్చీలు బహూకరించిన తల్లిదండ్రులు.

ఓదెల ప్రభాత వార్త : ఓదెల మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో ఓ చిన్నారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారి తల్లిదండ్రులు మేకల సతీష్, రజనీలు తమ కుమారుడి జన్మదినాన్ని పురస్కరించుకుని అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు కుర్చీలను బహూక రించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని, వారి విద్యాభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో కుర్చీలను అందజేసినట్లు తెలిపారు. జన్మదిన వేడుకల్లో చిన్నారులు సంతోషంగా పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం తల్లిదండ్రులు కేక్ కట్ చేసి చిన్నారులతో కలిసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కనికి రెడ్డి, రెడ్డి సతీష్, ఉపసర్పంచ్ గోపతి శ్రీలత ప్రవీణ్, వార్డు సభ్యులు దూలం సదానందం, గొర్ల శ్రీనివాస్, కొండ్ర లక్ష్మణ్, అప్పని తిరుపతి, రాపల్లి రాజయ్య, అంగన్వాడి టీచర్ దూరం స్వరూప నాయకులు చింతం కుమారస్వామి, పెండెం ఓదెలు, సిరిగిరి రాజారాం సూత్రాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

భూముల హద్దుల నిర్ధారణకు రీసర్వే కీలకం

తహసీల్దార్ రాముడు

కాల్వ శ్రీరాంపూర్, ప్రభాతవార్త: భూముల హద్దులు, భూ వివరాలను క్షేత్రస్థాయిలో పక్కాగా నమోదు చేసేందుకు భూ భారతి రీసర్వే చేపడుతున్నట్లు తహసీల్దార్ రాముడు తెలిపారు. మండలంలోని జాఫర్‌ఖాన్ పేట్ గ్రామంలో శుక్రవారం భూభారతి రీసర్వేపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రీసర్వేకు సంబంధించిన అంశాలను గ్రామస్తులకు వివరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీసర్వే విధానం, భూముల హద్దుల గుర్తింపు, పట్టా పాస్‌బుక్ ప్రాధాన్యాన్ని వివరించారు. భూ రికార్డుల్లో తప్పులు లేకుండా సర్వేయర్లు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి వివరాలను నమోదు చేస్తారనితెలిపారు. రీసర్వే ప్రక్రియలో గ్రామస్తులు తమ భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించి ఏవైనా పొరపాట్లు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని తహసీల్దార్ సూచించారు. రీసర్వేకు గ్రామస్తులు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ జ్యోత్స్న రెవిన్యూ సిబ్బంది, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





పదేళ్ల బారాస పాలనలో
ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు

ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తుంది
సహకార సంఘం చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త: మండలంలోని రాగంపేట గ్రామంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి హాజరైన మండల కాంగ్రెస్ అధ్యక్షులు సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్ల భారాస ప్రభుత్వంలో పేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని కానీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికీ కార్డు అందించడంతో పాటు సన్న బియ్యంతో వారి కడుపు నింపుతున్నమన్నారు. చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కృషి, పట్టుదలతో మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు దూసుకెళ్తుందన్నారు. అనంతరం అధికారులతో కలిసి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాగంపేట సర్పంచ్ మామిడి రాజేశం, డి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, చొప్పదండి మున్సిపల్ చైర్మన్ వడ్నూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్,కౌన్సిలర్స్ గుర్రం సుజీత్ రెడ్డి, ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్, పిట్టల వెంకటేష్,గుర్రం రాజేందర్ రెడ్డి, వడ్నూరి అనుష శ్యామ్ సుందర్, కనుమల్ల రాజశేఖర్, నాయకులు వల్లాల కృష్ణహరి,మునిగాల సుధాకర్ గౌడ్, మునిగాల రాజేందర్ ,గుర్రం రమేష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు ఈర్ల స్వామి, సింగసాని మల్లేశం, ఈర్ల కుమార్, దీకొండ రాజు గ్రామ ప్రజలు నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మదర్ తెరిసాలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

చొప్పదండి,ప్రభాతవార్త: భూపాలపట్నం లోని సెయింట్ మదర్ తెరిసా పాఠశాలలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు కలిసి పాల్గొనడంతో పాఠశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. ఈ వేడుకలు అందరిలో ఐక్యత, ఆత్మీయతను పెంపొందించాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫాదర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌవానికి, ప్రకృతి ప్రేమకు, సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా పిల్లలకు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడంతో పాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య సత్సంబంధాలు బలపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



ఆరోగ్య కేంద్రాలను సందర్శించిన రాష్ట్రస్థాయి బృందం

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:



టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జగ్గాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆత్మకూర్,పట్టణంలోని అంబేద్కర్ నగర్, జగ్గాసాగర్ ఆరోగ్య కేంద్రాలతో పాటు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్, సాయిరాం కాలనీ ఆరోగ్య కేంద్రాలను రాష్ట్రస్థాయి బృందం,మండల వైద్యాధికారులు శుక్రవారం సందర్శించారు. ఈసందర్భంగా ఆయా ఆరోగ్య కేంద్రాల్లో టీబీ చాంపియన్లు నిర్వహిస్తున్న కార్యక్రమాలను పరిశీలించి,వారి కార్యకలాపాలకు సంబంధించిన డైలీ ట్రాకింగ్ రిజిస్టర్లను తనిఖీ చేశారు.టీబీ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా టీబీ చాంపియన్ల పనితీరు, ప్రజలకు అందిస్తున్న అవగాహన సేవలు, కార్యక్రమాల అమలు తీరును రాష్ట్ర స్థాయి అధికారులు సమీక్షి ంచారు.అనంతరం అధికారులు మాట్లాడుతూ..దేశంలో క్షయవ్యాధి (టీబీ) నిర్మూలన లక్ష్యాన్ని సాధించడంలో టీబీ చాంపియన్ల పాత్ర అత్యంత కీలకమని,ప్రతి ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్వహించే టీబీ సంబంధిత కార్యక్రమాలతో పాటు ఇతర ఆరోగ్య అవగాహన కార్యక్రమాల్లో కూడా టీబీ చాంపియన్లను భాగస్వాములను చేయాలని సూచించారు.ప్రజలకు టీబీ వ్యాధి లక్షణాలు,వ్యాధి నిర్ధారణ,ఉచిత చికిత్స, చికిత్సను క్రమం తప్పకుండా పూర్తి చేయడం,వ్యాధి వ్యాప్తి నివారణ వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.అలాగే టీబీ బాధితులకు అవసరమైన సహకారం అందించడం, చికిత్స మధ్యలో నిలిపివేయకుండా ప్రోత్స హించడం,సమాజంలో టీబీపై ఉన్న అపోహలు,వివక్షను తొలగించేందుకు కృషి చేయాలని సూచించారు.టీబీ చాంపియన్ల కార్యకలాపాలను నిరంతరం పర్యవేక్షి స్తూ, వారి సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సంబంధిత వైద్య సిబ్బందికి తెలిపారు.టీబీ నిర్మూలన కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేయడానికి వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు,మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు,టీబీ చాంపియన్లు సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు.ఈకార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి, డాక్టర్ వొంటెల వాణి,టీబీ ట్రీట్‌మెంట్ సూపర్‌వైజర్ ఆంజనేయులు,ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ స్టేట్ లీడ్ ఆఫీసర్ పవన్ కుమార్,ఎం అండ్ ఈ ప్రతినిధి రాజేందర్,ఆత్మకూర్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ డాక్టర్ కృష్ణవేణి,ఏఎన్ఎం వసంత,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బతుకమ్మ పాటలతో అలరించిన చిన్నారులు

మల్లాపూర్, ప్రభాతవార్త:



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలను వాల్గొండ గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం ఎల్. రాజు, అంగన్‌వాడీ టీచర్లు అనుపరపు శారద, పూజిత ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో చిన్నారులు రంగురంగుల దుస్తులు ధరించి బతుకమ్మ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. చిన్నారుల కేరింతలు, పాటలతో పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల ప్రాంగణాలు పండుగ శోభను సంతరించుకున్నాయి. పిల్లల ఉత్సాహాన్ని చూసి గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.చిన్నారుల అభివృద్ధికి శారద కృషి అభినందనీయంఅంగన్‌వాడీ టీచర్ అనుపరపు శారద పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పడంతో పాటు వారి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తూ గ్రామస్తుల అభిమానాన్ని పొందుతున్నారు. చిన్నారుల్లో సృజనాత్మకతను పెంపొందించడం, మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు ఆమె చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని గ్రామస్తులు ప్రశంసిస్తున్నారు. పిల్లల అభ్యున్నతికి అంకితభావంతో సేవలందిస్తున్న శారదను పలువురు అభినందించారు.

పర్సు ఇవ్వకుంటే చంపేస్తానని బెదిరింపు.. నిందితుడి అరెస్ట్, రిమాండ్

గఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:

నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తిని అడ్డగించి, చంపేస్తానని బెదిరించి పర్సు లాక్కున్న యువకుడిని ఇబ్రహీంపట్నం పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.పోలీసుల వివరాల ప్రకారం.. మేడిపల్లి (ప) గ్రామానికి చెందిన సంకురి రాజేష్ (44) ఈ నెల 7న ఉదయం 5.30 గంటల సమయంలో గ్రామంలోని చెరువు వైపు నడుచుకుంటూ వెళ్తుండగా, అదే గ్రామానికి చెందిన ఏనుగు కృష్ణవంశీ (23) పల్సర్ బైక్‌పై వచ్చి అతడిని అడ్డుకున్నాడు. జేబులోని పర్సు ఇవ్వకపోతే చంపేస్తానని బెదిరించడంతో భయపడిన రాజేష్ పర్సును అతడికి ఇచ్చాడు. పర్సులో రూ.3 వేల నగదు ఉన్నట్లు బాధితుడు ఫిర్యాదు చేశాడు.ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, శుక్రవారం ఉదయం 11.20 గంటలకు అమ్మకపేట బస్టాండ్ వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నేరాన్ని అంగీకరించడంతో పాటు, బాధితుడి నుంచి లాక్కున్న నగదులో రూ.2 వేలు ఉన్నట్లు వెల్లడించాడని పోలీసులు తెలిపారు. పంచుల సమక్షంలో నగదును స్వాధీనం చేసుకుని నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు ఇబ్రహీంపట్నం ఎస్ఐ నవీన్ వెల్లడించారు.

శ్రీచైతన్యలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త



:మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల ఆవరణలో తెలంగాణ సంస్కృ తి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు..ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు,విద్యార్థినిలు సంప్రదాయ దుస్తులు ధరించి, వివిధ రకాల రంగు రంగుల పూలతో బతుకమ్మను అందంగా పేర్చారు. అనంతరం బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో సందడి చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూబతుకమ్మ పండుగ తెలంగాణ అడపడు చుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు పూల విశిష్టతకు, తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏ. జీ. యం రాజు, ప్రిన్సిపాల్ రవీందర్ రెడ్డి ఏ ఓ జ్యోతి రెడ్డి, మమత, కృష్ణ వేణి ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన ముందస్తు బతుకమ్మ వేడుకలు

చిగురుమామిడి, ప్రభాత వార్త :



చిగురుమామిడి మండలం ముల్కనూర్ తెలంగాణ మోడల్ స్కూల్‌లో బతుకమ్మ పండుగను పురస్కరించుకుని శుక్రవారం ముందస్తు బతుకమ్మ సంబరాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. సాంప్రదాయ దుస్తులు ధరించిన విద్యార్థినులు రకరకాల తంగేడు, గునుగు, చామంతి, గులాబీ పూలతో బతుకమ్మలను పేర్చి పాఠశాల ప్రాంగణంలో కొలువుదీర్చారు. అనంతరం విద్యార్థినులు, ఉపాధ్యాయులు బతుకమ్మల చుట్టూ తిరుగుతూ జానపద బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయాలను ప్రతిబింబించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాధించే విశిష్టమైన సాంస్కృతిక పండుగ అని పేర్కొన్నారు. ఈ పండుగ ప్రజల జీవితాల్లో నూతన ఉత్సాహాన్ని నింపి, శుభప్రదమైన ప్రారంభాలను చేకూర్చాలని ఆకాంక్షి ంచారు. అధర్మంపై ధర్మం, చెడుపై మంచి, అసత్యంపై సత్యం సాధించే విజయాన్ని బతుకమ్మ ప్రతిబింబిస్తుందని ఆమె వివరించారు. మానవాళి తమలో ఉన్న బలహీనతలు, అవగుణాలను అధిగమించి సన్మార్గంలో పయనించడానికి ఈ పండుగ స్ఫూర్తినిస్తుందని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మెట్‌పల్లి వార్త



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ, ఫ్రెషర్స్ డే వేడుకలు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ వేడుకలు, ఫ్రెషర్స్ డే సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తీసుకొచ్చిన తీరొక్క పూలతో మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు కలిసి బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు.అనంతరం కళాశాల ఆడిటోరియంలో మొదటి సంవత్సరం విద్యార్థులను ఆహ్వానిస్తూ ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ఆసం సంజీవ్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వై. రమేష్ బాబు, ఎంఆర్ఓ వరప్రసాద్, ఎంపీడీఓ గణేష్, ఎస్ఐ నవీన్ కుమార్ పాల్గొన్నారు. అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

ఎస్సారెస్పీ నీటి విడుదలపై డా. రఘు హర్షం

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త :



ఎస్సారెస్పీ నుంచి నీటి విడుదలకు ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడంపై టిఆర్ఎస్ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి డా. రఘు శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. రైతుల సాగునీటి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఇటీవల వీడియో ద్వారా విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.పంటలకు అవసరమైన సమయంలోనే సాగునీరు అందించాలని, విడుదల చేసిన నీరు చివరి ఆయకట్టు వరకు చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కాలువల్లో పూడిక తొలగించి, నీటి సరఫరాకు ఆటంకాలు లేకుండా చూడాలన్నారు. రైతుల సమస్యపై సానుకూలంగా స్పందించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

పూసల సంఘం ఆధ్వర్యంలో నాగరాజు, అజయ్ లకు సన్మానం



మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త:

మెట్‌పల్లి పట్టణంలోని పూసల సంఘం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 22వ వార్డు ఇన్‌చార్జిగా నియమితులైన సంఘ సభ్యుడు ఖమ్మం నాగరాజు, 13వ వార్డు కౌన్సిలర్ గుడికందుల అజయ్‌లను శుక్రవారం ఘనంగా సన్మానించారు. వారు రాజకీయంగా మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో పూసల సంఘం రాష్ట్ర నాయకులు చేని రమేష్, సంఘ అధ్యక్షుడు ముదురుకోళ్ల శ్రీనివాస్, కనకయ్య, శ్రీనివాస్, నరసయ్య, బాలరాజు, ఖమ్మం నరేందర్ తదితరులు పాల్గొన్నారు

ఇబ్రహీంపట్నంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:

ఇబ్రహీంపట్నం మండలంలోని మోడల్ స్కూల్, ప్రభుత్వ హైస్కూల్, కాకతీయ విద్యాలయాల్లో విద్యార్థులు బతుకమ్మ సంబరాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు స్వయంగా వివిధ రకాల పూలను సేకరించి బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా వేడుకలు ఉత్సాహంగా సాగాయి.ఈ కార్యక్రమంలో కాకతీయ విద్యాలయం కరస్పాండెంట్ రాపెల్లి సంజయ్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, హైస్కూల్ హెడ్‌మాస్టర్ రాజన్నతో పాటు ఆయా పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రామన్న పల్లె గ్రామ కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక

తంగళ్ళపల్లి ప్రభాతవార్త.



.తంగళ్లపల్లి మండలం రామన్నపల్లె గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ అధ్యక్షుడిగా నక్క సురేష్ యాదవ్,యూత్ అధ్యక్షుడిగా ఆత్మకూరి సంపత్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, మండల అధ్యక్షులు మునిగెల రాజు,ప్రవీణ్ జె టోనీ ఆదేశాల మేరకు ఈ ఎన్నిక జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాందాటి తిరుపతి యాదవ్,మండల సెక్రటరీ ఆత్మకూరి నాగరాజు యాదవ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తక్కళ్ల వేగం, గొర్రె రాజు, మాందాటి దేవయ్య, గంగుల తిరుపతి, గుండి శ్రీనివాస్, గుండి దేవయ్య,మెడుదుల చిన్న ఎల్లయ్య, చిగుర్ల వేణు, నీలం మల్లయ్య తదితరులు నూతనంగా ఎన్నికైన అధ్యక్షులకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు.

రాళ్లపేటలో నూతన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్లపల్లి మండలం రాళ్లపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను సర్పంచ్ బాలసాని పరుశరాములతో కలిసి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మునిగేల రాజు పంపిణీ చేశారు.గ్రామ సర్పంచ్ బాలసాని పరుశరాములు,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మునిగేల రాజులు ముఖ్య అతిథులుగా పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన స్మార్ట్ రేషన్ కార్డుల వల్ల లబ్ధిదారులకు రేషన్ తో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సులభంగా అందుతాయని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ కార్డులు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.లబ్ధిదారులు కొత్త కార్డులు అందుకున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇమామ్,కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి చెన్నమనేని ప్రశాంత్,కాంగ్రెస్ మైనారిటీ మండల అధ్యక్షుడు షేక్ బాబు ఆలీ,నాయకులు కట్కం రాజశేఖర్,గణాధి కిషన్,ఇక్బాల్,సురేష్,దేవరాజు,బాలసాని శ్రీనివాస్,వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

సరస్వతీ విద్యానికేతన్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని సరస్వతీ విద్యానికేతన్ ఇంగ్లీష్



మీడియం పాఠశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను పురస్కరించుకొని విద్యార్థినీ,విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి,పాటలు పాడుతూ ఆడి పాడారు. బతుకమ్మ పండుగ ప్రకృతి,పూలను పూజించే గొప్ప పండుగ అని,భవిష్యత్ తరాలకు మన సంస్కృతిని తెలియజేయడమే ఈ వేడుకల ఉద్దేశ్యమని కరస్పాండెంట్ కొక్కుల శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కొక్కుల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ పూర్ణిమ, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

పూల పండుగతో పులకరించిన ఆడిపాడిన విద్యార్థినులు

సిరిసిల్ల అర్చన్ ప్రభాత వార్త

:రాజన్న సిరిసిల్ల పట్టణ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్) నెహ్రూనగర్‌లో ముందస్తు బతుకమ్మ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి పాఠశాల ప్రాంగణంలో పండుగ సంబరాలు జరుపుకున్నారు. చిన్నారులు ఇంటి నుంచి తీసుకొచ్చిన తంగేడు, గునుగు, బంతి, చామంతి వంటి తీరొక్క పూలతో ఉపాధ్యాయులు, విద్యార్థినులు కలిసి అందమైన బతుకమ్మలను పేర్చారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ పండుగ విశిష్టతను, ప్రకృతిని ఆరాధించే విశేషాలను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. అనంతరం బతుకమ్మను మధ్యలో ఉంచి ఉపాధ్యాయులు, విద్యార్థినులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా చప్పట్లు కొడుతూ బతుకమ్మ పాటలకు లయబద్ధంగా ఆడిపాడారు. చిన్నారుల ఆటపాటలతో పాఠశాల ప్రాంగణమంతా పండుగ శోభ సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శుభోదయ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..



తంగళ్లపల్లి మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శుభోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ విశిష్టతను వివరించారు. అమ్మవారు తొమ్మిది రోజుల్లో తొమ్మిది రూపాలలో దర్శనమిస్తుందని, ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై సద్దుల బతుకమ్మతో ముగిసే ఈ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని అన్నారు.ఇది పూలను,ప్రకృతిని పూజించే పండుగ అని, ఐకమత్యానికి,భక్తికి నిదర్శనమని తెలిపారు.అలాగే దసరా పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తు అని,పాఠశాలలో జమ్మి పూజ కూడా నిర్వహించామని అన్నారు.అనంతరం విద్యార్థులు బతుకమ్మ ఆడి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

బెల్టు షాపుల మూసివేతకు రాళ్లపేట గ్రామస్తులు ఏకగ్రీవ తీర్మానం

..తంగళ్లపల్లి, ప్రభాతవార్త.



తంగళ్లపల్లి మండలం రాళ్లపేట గ్రామ పంచాయతీ పరిధిలోని అక్రమ బెల్టు షాపులను పూర్తిగా మూసివేయాలని గ్రామసభలో ఏకగ్రీవ తీర్మానం చేశారు.గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బాలసాని పరశురాములు అధ్యక్షతన జరిగిన గ్రామసభలో గ్రామ పాలకవర్గం, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సమక్షంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ పరశురాములు మాట్లాడుతూ గ్రామంలో బెల్టు షాపుల వల్ల తాగుడు సమస్య పెరిగి,గొడవలు, కుటుంబ కలహాలు ఎక్కువవుతున్నాయన్నారు. బెల్టు షాపులు మూసివేస్తే గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొంటుందని,మహిళల భద్రత, కుటుంబాల ఆర్థిక పరిస్థితి,యువత భవిష్యత్తు బాగుపడుతుందని అన్నారు.రాళ్లపేటను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.అక్రమంగా మద్యం విక్రయిస్తే రూ.20,000 జరిమానా విధిస్తామని హెచ్చరించారు.బెల్టు షాపులు నిర్వహించకుండా ప్రజలు,యువత,మహిళా సంఘాలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

సిరిసిల్ల వార్త



అంగన్వాడీ కార్యకర్తల సేవలు అభినందనీయం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



ఇల్లంతకుంట మండలంలోని వల్లంపట్ల గ్రామంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు దొడ్ల రేఖ,చిత్ర రేఖలను శుక్రవారం బీజేపీ శ్రేణులు ఘనంగా సన్మానించారు.దాచారం గ్రామ వైద్య సిబ్బందిని శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులు,గర్భిణులు,బాలింతలకు అంగన్వాడీ ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలు ఎంతో అమోఘం అన్నారు.చిన్నారుల ఆరోగ్యం,పోషకాహారం,మహిళల సంక్షేమం కోసం అంగన్వాడీ సిబ్బంది చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు.సమాజ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న వారి సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించి గౌరవించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్,మహిళా మోర్చా నాయకులు ముత్తక్క, మండల అధ్యక్షురాలు మారవేణి దివ్య రాజు,చిమ్మనగొట్టు శ్రీనివాస్,బోయిని రంజిత్,గుంటి వేణు,అజయ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలోని గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థినులు కేశవేణి అన్విత,ఎండ్ర సంజన రాష్ట్రస్థాయి జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు పావని తెలిపారు.గత నెల 29న వేములవాడలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి అర్హత సాధించారు.ఈ నెల10 నుంచి 12 వరకు కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో వారు పాల్గొననున్నారు.విద్యార్థినులను వ్యాయామ ఉపాధ్యాయుడు సాన బాబు,గ్రామ సర్పంచ్ బద్ధం శేఖర్ రెడ్డి,అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ బట్టు పద్మ,గ్రామపంచాయతీ పాలకవర్గం,ఉపాధ్యాయులు,గ్రామస్తులు అభినందించారు.

పంచాయతీ సిబ్బందికి దుస్తుల పంపిణీ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

దసరా పండుగను పురస్కరించుకుని ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్ పేట గ్రామపంచాయతీ సిబ్బందికి గ్రామ సర్పంచ్ కముటం లావణ్య రాములు శుక్రవారం దుస్తులు పంపిణీ చేశారు.గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిబ్బందికి పండుగ కానుకలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ,వీధుల పరిశుభ్రతతో పాటు ప్రజలకు అవసరమైన సేవలు అందించడంలో గ్రామపంచాయతీ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నట్లు పేర్కొన్నారు.పండుగల సమయంలో సిబ్బందిని ప్రోత్సహించడం,వారితో సంతోషాలను పంచుకోవడం లక్ష్యంగా దుస్తులు పంపిణీ చేశామన్నారు.ఈ సందర్భంగా సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గడ్డమీది పద్మ,గ్రామ పంచాయతీ కార్యదర్శి పులి సంధ్య,వార్డు సభ్యులు,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ బి.రాజా గౌడ్ మాట్లాడుతూ వయోవృద్ధుల హక్కులను పరిరక్షి ంచాల్సి న బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తల్లిదండ్రుల పట్ల అశ్రద్ధ చూపినా,వారిని నిరక్ష ్యం చేసినా సంతానంపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సెర్ప్ జెండర్ కార్యక్రమాల ద్వారా వృద్ధులకు వారి హక్కులపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి యం.రఘువరణ్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 409 వయోవృద్ధుల సంఘాలను ఏర్పాటు చేసి 4,228 మందిని సభ్యులుగా చేర్పించామని తెలిపారు.మిగిలిన వారిని కూడా సంఘాల్లో చేర్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుజాత మాట్లాడుతూ వృద్ధాప్యంలో వచ్చే శారీరక,ఆరోగ్య సమస్యలకు స్థానిక గ్రామ ఆరోగ్య కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం



వివిధ మండలాల్లో ఉత్తమ సేవలు అందించిన సీనియర్ స్వశక్తి మహిళా సభ్యులను శాలువాలు,జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ వేడుకల్లో సెర్ప్ అదనపు ప్రాజెక్టు అధికారిణి పి.సునీత,కోఆర్డినేటర్ మహేష్,జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు యం.ఆమనీ,వయోవృద్ధుల హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి హన్మంత రెడ్డి,రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి రవీందర్ కుమార్,డీపీఎంలు,ఏపీఎంలు,సీసీలు,వివిధ మండలాల సీనియర్ మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

స్లేట్ హైస్కూల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు

సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ఆడి పాడిన చిన్నారులు

జగిత్యాల టౌన్,ప్రాంత వార్త..

తెలంగాణ పూల పండుగ బతుకమ్మ పండుగను పురస్కరించుకుని జగిత్యాల పట్టణంమిషన్ కాంపౌండ్ లోని స్లేట్ హైస్కూల్లో శుక్రవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు అత్యంత వైభవంగా, సంప్రదాయబద్ధంగా జరిగాయి.పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు కలిసి తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర తీరొక్క పూలతో అందంగా, ఎత్తుగా బతుకమ్మను పేర్చారు. స్కూల్ ఆవరణ మధ్యలో పెద్ద బతుకమ్మను ఉంచి, విద్యార్థినులు రంగురంగుల పట్టు పరికిణీలు, లంగా ఓణీలలో ముస్తాబై వచ్చారు.అనంతరం బతుకమ్మ చుట్టూ వలయాకారంలో తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... అంటూ సంప్రదాయ పాటలు ఆలపిస్తూ, చప్పట్లు కొడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. చిన్నారుల ఆటపాటలు, నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు మాట్లాడుతూబతుకమ్మ కేవలం పండుగ మాత్రమే కాదని, తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, ప్రకృతిని ఆరాధించే గొప్ప సంస్కృతికి ప్రతీక అని అన్నారు. రాబోయే తరానికి మన పండుగల విశిష్టత, పూల ప్రాముఖ్యత,



తొమ్మిది రోజుల వేడుకల వెనుక ఉన్న చరిత్రను తెలియజేయడమే తమ లక్ష ్యమని తెలిపారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, ఐక్యత, సంప్రదాయాల పట్ల గౌరవం పెంపొందుతుందని పేర్కొన్నారు.ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు కూడా విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడి సందడి చేశారు. పాఠశాల ఆవరణమంతా పూల పరిమళాలతో, బతుకమ్మ పాటలతో మారుమోగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ తిరుపతి రెడ్డి, కరెస్పండెంట్ జగన్మోహన్ రెడ్డి,ప్రిన్సిపాల్ స్వప్న, రాజ్యలక్ష్మి ,ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

పూల పండుగకు విద్యార్థుల సందడి.. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రభుత్వ జూనియర్ కళాశాల కొడిమ్యాలలో ఘనంగా నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో, ప్రిన్సిపల్ పి. గోపాల్ పర్యవేక్షణలో జరిగిన వేడుకల్లో విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. పూలతో అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ విద్యార్థులు చేరి బతుకమ్మ పాటలు పాడుతూ సంప్రదాయ ఆటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పి. గోపాల్ మాట్లాడుతూ తెలంగాణలో బతుకమ్మకు విశిష్ట స్థానం ఉందని, తొమ్మిది రోజుల పాటు ఈ పండుగను సంప్రదాయబద్ధంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. విద్యార్థుల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన



పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి. భాస్కర్, అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య టెక్నో కర్ష్యలం లో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు

.జగిత్యాల టౌన్,ప్రభాత వార్త.

.జగిత్యాల పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో కర్ష్యాలం పాఠశాలలో మందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి..పాఠశాల ఒకటి మరియు రెండవ బ్రాంచ్ విద్యార్థినీలు ఉపాధ్యాయులు వేడుకలలో పాల్గొన్నారు..విద్యార్థినిలు సాంప్రదాయ దుస్తులు ధరించి బతకమ్మను చేతబట్టి ఆటపాటలతో ఆలరించారు..కార్యక్రమానంతరం ప్రిన్సిపాల్ సారిక మాట్లాడుతూ అనాదిగా వస్తున్న సంప్రదాయాలను గౌరవించాలనిగౌరీదేవిని పూల రూపంలో పూజించడమే ఈ బతుకమ్మ ..ఆ తల్లి ఆశీస్సులు మనందరిపై ఉండాలని అన్నారు కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం రాజు



బ్రాంచ్ వన్ ప్రిన్సిపాల్ కిరణ్, బ్రాంచ్ 2 ప్రిన్సిపల్ సారిక, ఇన్చార్జులు స్వాతి, ప్రదీప్ ,వనిత, శిరీష, తదితరులు పాల్గొన్నారు

జగిత్యాల పోలీస్ శాఖకు గణేష్ ఉత్సవ సమితి, వీహెచ్‌పీ ఘన సన్మానం

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలో గణేష్ మండపాల నిర్వాహకులకు పూర్తి భద్రత కల్పిస్తూ, నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా జరిగేలా విధులు నిర్వహించిన జగిత్యాల డీఎస్పీ పురుషోత్తం, సీఐ కరుణాకర్‌లను గణేష్ ఉత్సవ సమితి, విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు కలిసి చిరు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు బోయిని పద్మాకర్, గణేష్ ఉత్సవ సమితి నగర అధ్యక్షుడు జిట్టవేణి అరుణ్ కుమార్, విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్



కుమార్, జిల్లా కోశాధికారి మామిడాల రాములు, సత్సంగ్ ప్రముఖ్ అనుపురం శ్రీధర్, బడే శంకర్, పుల్లా రాజు తదితరులు పాల్గొన్నారు

జగిత్యాల వార్త

జగిత్యాలలో వైభవంగా మాస శివరాత్రి వేడుకలు



జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త

:జగిత్యాల పట్టణంతో పాటు మండలంలోని గ్రామాల్లో శుక్రవారం మాస శివరాత్రి వేడుకలు ఆధ్యాత్మిక శోభతో వైభవంగా జరిగాయి. వేకువజాము నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తడంతో జగిత్యాల పరిసర ప్రాంతాలు శివనామస్మరణతో మార్మోగాయి.పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వామివారి జన్మ నక్షత్రమైన ఉత్తరా నక్షత్రాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజారి లక్ష్మీ ్మపతి శాస్త్రోక్తంగా పంచామృతాభిషేకం, గణపతి పూజ,అష్టాభిషేకం,మహా అర్చనలు జరిపించారు.అనంతరం భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కొండపై వెలసిన శ్రీ గుట్ట రాజేశ్వర స్వామి ఆలయంలో మాస శివరాత్రిని పురస్కరించుకుని రుద్ర హవనం,మహా రుద్రాభిషేకం,లింగోద్భవ కాల పూజలు వైభవంగా సాగాయి.పూజారి గుంటి జగదీశ్వర్ భక్తుల గోత్రనామాలతో అర్చనలు నిర్వహించగా,మారేడు దళాలు,రంగురంగుల పూలతో శివలింగాన్ని మనోహరంగా అలంకరించారు.పొలాస గ్రామంలోని 108 శ్రీ చక్ర సహిత లలితా మాత ఆలయంలో ఫౌండర్ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య ఆధ్వర్యంలో మణిద్వీప వర్ణన,లలితా సహస్రనామ పారాయణాలతో పాటు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీ చక్రాలకు కుంకుమార్చనలు చేశారు. అలాగే,సహస్ర లింగాల దేవాలయంలో ఫౌండర్ చైర్మన్ నలమాసు గంగాధర్ ఆధ్వర్యంలో భక్తులు తమ స్వహస్తాలతో వేయి శివలింగాలకు పసుపుతో ప్రత్యేక అభిషేకం చేశారు. సమీపంలోని సూర్య ధన్వంతరి ఆలయంలోనూ శివునికి వివిధ రకాల అభిషేకాలు,ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ గిరి నాగభూషణం,మాజీ కౌన్సిలర్ వీరబత్తిని శ్రీనివాస్,నలమాసు గంగాధర్,కొత్త ప్రతాప్,కొయ్యడ రమేష్,కొయ్యడ శేఖర్,ఎన్నం కిషన్ రెడ్డి,గురుస్వామి నీలం దశరథ రెడ్డి, ఉటూరి రమేష్,ఉటూరి కళ్యాణి,మహేష్,చెల్లం సత్తయ్య,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర జిల్లా కార్యాలయాల సముదాయంలో ఉచిత వైద్య శిబిరం



జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల సమగ్ర జిల్లా కార్యాలయాల సముదాయంలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ రాజగౌడ్,డిఆర్ డిఓ రఘువరన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.డిఎంహెచ్వో డాక్టర్ జి.సుజాత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో ఎన్ సిడి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి,వైద్యాధికారి డాక్టర్ కృష్ణవేణి, ఇన్‌ఛార్జ్ డెమో రవీందర్ రాథోడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులతో పాటు డిఎంహెచ్వో సుజాత మాట్లాడుతూ,వృద్ధులు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు కల్పించడం, వ్యాధులను ముందుగానే గుర్తించి తగిన వైద్య సలహాలు అందించడమే ఈ శిబిరం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.శిబిరానికి వచ్చిన ప్రజలకు రక్తపోటు తదితర ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం గోదావరి,ఏఎన్ఎం సంధ్య,ఆశా కార్యకర్త శ్రీవాణి తదితర వైద్య సిబ్బంది సమన్వయంతో పాల్గొని ప్రజలకు సేవలందించారు.

అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో అంబరాన్ని అంటిన బతుకమ్మ ఉత్సవాలు

కొత్తపల్లి అక్టోబర్ 9 ప్రభాతవార్త

బతుకమ్మ తెలంగాణ రాష్ట్ర వైభవాన్ని చాటి చెప్తుందని తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మను ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్దలతో ఆనందంతో జరుపుకోవాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను పురస్కరించుకుని నిర్వహించిన బతుకమ్మ , దాండియా ఉత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు భారతదేశంలో అత్యంత ప్రసిద్ధమైన సాంప్రదాయ జానపద నృత్యాలలో దాండియా ఒకటని, గుజరాత్ రాష్ట్రంలో ఉద్భవించి భారతదేశం అంతటా ప్రజాదరణ పొంది సాధారణంగా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎంతో ఉత్సాహంగా నిర్వహిస్తారని తెలిపారు. ఈ నృత్యం ప్రజల మధ్య స్నేహభావాన్ని పెంపొందిస్తుందని మరియు సామాజిక ఐక్యతను బలోపేతం చేస్తుందని వారు చెప్పారు. బతుకమ్మ వేడుకల్లో సద్దుల బతుకమ్మకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని, మహిళలు భక్తిశ్రద్ధలతో బతకమ్మలను పేర్చి ఆటపాటలతో వేడుకలను నిర్వహించారని, అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో సైతం



బతుకమ్మ వేడుకలను నిర్వహించడం ఒక గొప్ప ఆనవాయితీ అని నేటికీ ఆ సంస్కృతిని పాటించడం స్ఫూర్తిదాయకమని చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ఆలపించిన పలు బతుకమ్మ దాండియా పాటలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ప్రజాక్షేత్రంలో పరాభవం తప్పదు

ప్రజల సమస్యలను విస్మరించి ఉనికి కోసం రాజకీయ డ్రామాలు
జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి అనంతుల రమేష్

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త

:కరీంనగర్ నగరంలో ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమవుతూ, అభివృద్ధిని విస్మరించి రాజకీయ విమర్శలకే పరిమితమవుతున్న బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు రానున్న రోజుల్లో ప్రజల నుంచి తగిన సమాధానం తప్పదని జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి అనంతుల రమేష్ అన్నారు. శుక్రవారం తీగలగుట్టపల్లిలోని 3వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఎనినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొని నీటి ఎద్దడి, కరెంటు కోతలు వంటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో బాధ్యతాయుతమైన ప్రతిపక్షాలుగా ప్రజలకు అండగా నిలవాల్సిన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ప్రజా సమస్యలను పక్కనపెట్టి రాజకీయ విమర్శలకు ప్రాధాన్యత ఇస్తున్నాయని విమర్శించారు.కార్పొరేషన్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో బీజేపీ విఫలమైందని ఆరోపించారు. నగరంలో డంపింగ్ యార్డు సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు నత్తనడకన సాగుతుండటంతో నాలుగేళ్లుగా ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో నీటి ఎద్దడి మరింత తీవ్రమవుతోందని అన్నారు.నగర అభివృద్ధికి సహకరించాల్సిన పార్టీలు



పరస్పర విమర్శలతో కాలం గడుపుతున్నాయని, రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నాలు చేస్తున్నాయని అనంతుల రమేష్ ఆరోపించారు. మేయర్ పీఠం విషయంలో బీఆర్ఎస్, బీజేపీల మధ్య రాజకీయ అవగాహన ఉందని విమర్శిస్తూ, నగర ప్రజల సమస్యల పరిష్కారంపై రెండు పార్టీలు దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.ప్రశాంత వాతావరణానికి పేరుగాంచిన కరీంనగర్ నగరంలో రాజకీయ ఘర్షణలకు తావివ్వకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. బాధ్యతాయుతమైన ప్రతిపక్షాలుగా ప్రభుత్వానికి నిర్మాణాత్మక సూచనలు చేస్తూ నగర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు హితవు పలికారు.ఈ కార్యక్రమంలో మూల క్రిష్ణారెడ్డి, కూన దామోదర్, మెతుకు కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

ట్రినిటీ స్కూల్ ఆఫ్ లెర్నింగ్ లో వైభవంగా బతుకమ్మ సంబరాలు

కొత్తపల్లి అక్టోబర్ 9 ప్రభాతవార్త

కరీంనగర్ రేకుర్తి సాలేహే నగర్ లోని ట్రినిటీ – ది స్కూల్ ఆఫ్ లెర్నింగ్ లో ముందస్తు బతుకమ్మ మ దసరా ఉత్సవాలను శుక్రవారం, ఉత్సాహంగా, సాంస్కృతిక వైభవంతో పండుగ వాతావరణంలో నిర్వహించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, తెలంగాణ గొప్ప సాంస్కృతిక వారసత్వం సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఈ వేడుకను విజయవంతం చేశారు. విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థుల తల్లుల కోసం పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఫైర్ లెస్ వంటల పోటీకి విశేష స్పందన లభించింది. ఇందులో పాల్గొన్న వారు తమ వంట కళా ప్రతిభను చాటుకున్నారు. ఫైర్‌లెస్ డిష్ మేకింగ్ పోటీ ఉత్తమ బతుకమ్మ తయారీ పోటీలలో విజేతలకు డైరెక్టర్ డా. దాసరి మమతా రెడ్డి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేసి, వారి ప్రతిభ అంకితభావాన్ని అభినందించారు.తల్లిదండ్రులు ప్రదర్శించిన అద్భుతమైన డాండియా నృత్యంతో వేడుకలు మరింత రంగులమయమై అలరించాయి అనంతరం తల్లిదండ్రులు, విద్యార్థులు, డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్ కలిసి



ఉత్సాహభరితమైన సంప్రదాయ బతుకమ్మ నృత్యాన్ని ప్రదర్శించారు. ఉత్సాహభరితమైన నృత్యం ఈ వేడుకల్లో ఆనందం, ఐక్యత సాంస్కృతిక గర్వభావంతో కూడిన వాతావరణాన్ని సృష్టించాయివేడుకల్లో సంప్రదాయ రావణ దహనం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఇది చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచి, సత్యం, ధర్మం నైతిక విలువల ప్రాముఖ్యతను అందరికీ గుర్తుచేసింది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రత్నమాల బెహరా , కోఆర్డినేటర్లు శ్రీకాంత్ సుమ ప్రియ అడ్మిషన్ కౌన్సిలర్. చరణ్‌జిత్ కౌర్ అధ్యాపక అధ్యాపకేతర బృందం తదితరులు పాల్గొన్నారు

అధునాతన ఈఎన్టీ చిత్సలకు కేరాఫ్ యశోద హాస్పిటల్స్

యశోద హాస్పిటల్ డా.అశీష్ డోరా ఘన్‌పూర్

కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త

:వివిధ చెవి, ముక్కు, గొంతు సబ్‌స్పెషాలిటీల నిపుణులు సమన్వయంతో పనిచేస్తూ, రోగులకు ప్రత్యేకమైన, సమగ్ర వైద్య సేవలను అందించాలనుకుంటున్నామని సోమాజిగూడలో యశోద హాస్పిటల్స్ కు చెందిన డా.అశీష్ డోరా ఘన్‌పూర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని యశోద మెడికల్ సెంటర్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమగ్ర ఈఎన్టీ వైద్య సేవలను మరింత బలోపేతం చేస్తూ, లారింజాలజీ, పీడియాట్రిక్ ఈఎన్టీ, ఎయిర్‌వే సర్జరీ, హెడ్, నెక్ సర్జరీ, రైనాలజీ, స్కల్ బేస్ సర్జరీ, ఓటాలజీ, అలర్జీ వంటి విభాగాల్లో అధునాతన వైద్య సేవలను అందించే ప్రత్యేక నిపుణుల బృందం అందుబాటులో ఉందన్నారు. వాయిస్, మింగడంలో సమస్యలు, పిల్లల్లో శ్వాసనాళాలకు సంబంధించిన సమస్యలు, లారింగోట్రాకియల్ స్టెనోసిస్, స్వరపేటికకు సంబంధించిన సమస్యలు, గురక, నిద్రలో శ్వాసకు సంబంధించిన సమస్యలు, ఇతర క్లిష్టమైన శ్వాసనాళ సమస్యలకు ఈ బృందం ప్రత్యేక పరీక్షలు, వైద్య చికిత్సలు, శస్త్రచికిత్సలను అందిస్తోందన్నారు. హైడెఫినిషన్ ఎండోస్కోపీ, న్యారో బ్యాండ్ ఇమేజింగ్, స్ట్రోబోస్కోపీ వంటి ఆధునిక నిర్ధారణ సదుపాయాలు, అలాగే అధునాతన శస్త్రచికిత్సా పద్ధతుల సహకారంతో, వివిధ ఈఎన్టీ సబ్‌స్పెషాలిటీల నిపుణుల సమన్వయంతో ఒకే చోట సమగ్ర, శాస్త్రీయ ఆధారాలతో కూడిన, రోగి కేంద్రిత వైద్య సేవలను అందించడమే ఈ యూనిట్ లక్ష్యం అన్నారు. ఈ నిపుణుల బృందంలో లారింజాలజీ, పీడియాట్రిక్ ఈఎన్టీ, ఎయిర్‌వే సర్జరీ, అలర్జీ మరియు ఓటాలజీలో ప్రత్యేక నైపుణ్యం కలిగిన తన తో పాటు హెడ్, నెక్ ఆంకో సర్జరీ, రైనాలజీ, స్కల్ బేస్ సర్జరీలో నైపుణ్యం కలిగిన డా.ఎన్.అపూర్వా రెడ్డి కూడా ఉన్నారన్నారు.

కరీంనగర్ వార్త



అంగరంగ వైభవంగా కోట పబ్లిక్ స్కూల్ లో బతుకమ్మ సంబరాలు



కొత్తపల్లి,అక్టోబర్ 9 (ప్రభాతవార్త)

కరీంనగర్ రేకుర్తి , సాలే నగర్ లోని కోట జూనియర్ కళాశాల, కేపిఎస్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాల ముందస్తు వేడుకలు అత్యంత వైభవంగా కన్నుల పండగ జరిగాయి. కోటా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బి అంజిరెడ్డి ముందస్తు బతుకమ్మ సంబరాలను లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులు, జూనియర్ కళాశాలల విద్యార్థినిలు బతుకమ్మలను తయారు చేసుకొని ఊరేగింపుగా రేకుర్తి లోని కోట అడ్వాన్స్, కెపిఎస్ పాఠశాలల ఆవరణలో ఏర్పాటు చేసిన ముందస్తు బతుకమ్మ సంబరాల వేడుకల్లో విద్యార్థినులు పలు జానపద బతుకమ్మ పాటలతో నృత్యం చేస్తూ అలరించారు. చిన్నారులు బతుకమ్మ ముందస్తు సంబరాల సందర్భంగా వేషధారణలు పలువురిని ఆలరించాయి. ఈ కార్యక్రమాల్లో కళాశాలల ప్రిన్సిపాల్ లు, ఉపన్యాసకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విజన్ హై స్కూల్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

: కొత్తపల్లి అక్టోబర్ 9(ప్రభాతవార్త)



కరీంనగర్ రేకుర్తి లోని విజన్ హై స్కూల్ లో ముందస్తుగా బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజన్ స్కూల్ కరస్పాండెంట్ సిరిపురం ప్రసాద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులు వివిధ రకాల పూలను తీసుకొచ్చి రంగురంగుల బతుకమ్మలు పేర్చి బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. వేడుకలలో భాగంగా విద్యార్థిని విద్యార్థుల నృత్యాలు, విద్యార్థుల తల్లిదండ్రుల యొక్క బతుకమ్మ ఆటలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ సిరిపురం ప్రసాద్ మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ ఆచార సాంప్రదాయాలకు ప్రతీక, మన ఆడపడుచుల ఆత్మగౌరాన్ని చాటే పూల వేడుక కావున ఈ పూల పండుగను ఎంతో వైభవంగా, ఘనంగా నిర్వహించుకుంటారు. అందులో భాగంగా ఈ పండగ యొక్క సంస్కృతిని, సాంప్రదాయాలను విద్యార్థులందరికీ వివరించడం ఇంతగానో అవసరం అన్నారు జరిగింది. అదేవిధంగా విద్యార్థిని, విద్యార్థులకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు అందరికీ ముందస్తుగా బతుకమ్మ మరియు దసరా శుభాకాంక్షలు తెలిపారు . కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సందవేణి వెంకట్ , ఇంచార్జ్ ప్రతిభ భారతి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

హిందీ టీచర్ ను నియమించాలని ముఖ్యమంత్రి కి విద్యార్థుల తపాలా లేఖ

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల మున్సిపల్ పరిధి యకిన్ పూర్ గ్రామంలో హిందీ సబ్జెక్టుకు గాను ఉపాధ్యాయులు లేరని విద్యార్థులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తపాలా లేక ద్వారా విజ్ఞప్తి చేశారు. జడ్పీహెచ్ఎస్ స్కూల్లో 2025 26 గాను ఇప్పటివరకు హిందీ టీచర్ నియమించలేరని, విద్యా సంవత్సరం ముగియానుంది అయినప్పటికీ ఇప్పటివరకు హిందీ టీచర్ లేడన్నారు. 10వ తరగతి విద్యార్థులు హిందీ టీచర్ ను నియమించాలని శుక్రవారం తపాలా దినోత్సవం సందర్భంగా విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డి కి, విద్యాశాఖ మంత్రికి పోస్ట్ కార్డుల ద్వారా హిందీ టీచర్ను నియమించాలని పోస్ట్ కార్డులు పంపించారు.

రాహుల్ గాంధీ, ప్రియాంకల అక్రమ అరెస్టును నిరసిస్తూ ధర్నా, రాస్తారోకో

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:

కాంగ్రెస్ లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ వాద్రా లపై జరిగిన దాడి, అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తూ శుక్రవారం కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి సజ్జద్ మహమ్మద్ ఆధ్వర్యంలో జమ్మికుంటలో భారీ ధర్నా.. రాస్తారోకో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా సజ్జద్ మహమ్మద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాజ్యాంగ పరిరక్షణ కోసమే ధర్మపోరాటం చేస్తున్న రాహుల్ గాంధీ, కేవలం ఒక పార్టీ కోసమో, వ్యక్తుల కోసమో పోరాడటం లేదని.. ముమ్మాటికీ దేశంలో అపహాస్యానికి గురవుతున్న "రాజ్యాంగ పరిరక్షణ కోసమే" వారు పోరాడుతున్నారని ఆయన స్పష్టం చేశారు. ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూడటం దుర్మార్గమన్నారు. ఓటు హక్కును హరిస్తున్న కేంద్రం ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోందని, సామాన్య పౌరుల ఓటు హక్కును హరించే స్థాయికి దిగజారిందని ఆయన విమర్శించారు. ప్రజాస్వామ్య విలువల కోసం కేంద్ర ప్రభుత్వంపై తాము చేస్తున్న ఈ పోరాటం ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగదని ఆయన హెచ్చరించారు. జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి.. ఎన్నికల ప్రక్రియలో, ప్రజాస్వామ్య వ్యవస్థల నిర్వహణలో జరుగుతున్న ఈ అప్రజాస్వామిక చర్యలకు పూర్తి బాధ్యత వహిస్తూ, జ్ఞానేష్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని యూత్ కాంగ్రెస్ పక్షాన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులపై ఇలాగే అక్రమ అరెస్టులు, దాడులు కొనసాగిస్తే యువజన కాంగ్రెస్ చూస్తూ ఊరుకోదని ఆయన ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు. ప్రజల పక్షాన నిలబడి, ప్రజాస్వామ్య రక్షణ కోసం



అవసరమైతే జమ్మికుంట వేదికగా ఈ పోరాటం ఉధృతం చేపడతామని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సాగిన ఈ నిరసన కార్యక్రమంలో స్థానిక జమ్మికుంట మున్సిపల్ కాంగ్రెస్ కౌన్సిలర్ చంద రాజు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు చిన్నాల శ్రీకాంత్, దౌలత్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు, శనిగరపు తరుణ్, పంజాల అజయ్, పాతకాల రమేష్, ఎన్. ఎస్. యు.ఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పర్వేజ్, బాబర్ యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బూడిగే శ్రీకాంత్, జమ్మికుంట ఉపాధ్యక్షులు రాచపల్లి సాగర్, వేవునూరి వినయ్, అకినపల్లి శ్యామ్ కళ్యాణ్, సేవాదళ్ మండల అధ్యక్షులు రామకృష్ణ, జమ్మికుంట మండలం ప్రధాన కార్యదర్శులు వోల్లాల రవి, టెంకురాల కిషోర్, మరపల్లి అజయ్, రాజేష్, ఇమ్రాన్, రాచపల్లి రాజశేఖర్, శనిగరపు రాజు, శివ, కోలుగురి రవి, సమీర్ సందీప్, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు రాజు, అభిషేక్, రాజవంశన్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ బాధ్యతను గ్రామ పంచాయతీలకే అప్పగించాలి

బిసి జేఏసి డిమాండ్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ చేసే బాధ్యతను పూర్తిగా గ్రామ పంచాయతీలకే అప్పగించాలని బిసి జేఏసి హుజురాబాద్ నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, అధ్యక్షులు సందేల వెంకన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హుజురాబాద్ మున్సిపాలిటీ ఆవరణలో నిర్వహించిన బిసి జేఏసి సమావేశంలో వారు మాట్లాడుతూ... తెలంగాణలో గ్రామ పంచాయతీలకు నూతన పాలక వర్గాలు ఎన్నికైన తర్వాత కూడా, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ బాధ్యతలను పాత ఇందిరమ్మ కమిటీలకే అప్పగించడం సరైన పద్ధతి కాదని వారు పేర్కొన్నారు. ఫిబ్రవరి 2024 నుండి డిసెంబర్ 2025 వరకు ఉన్న స్పెషల్ ఆఫీసర్ల పాలన కాలంలో ఈ కమిటీలను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన పాలక వర్గాలు ఉన్నందున, పాత కమిటీలను కొనసాగించి స్థానిక సంస్థల అధికారాలను నిర్వీర్యం చేయడం సమంజసం కాదన్నారు. స్పెషలాఫీసర్ల కాలంలో నియమించబడిన ఇందిరమ్మ కమిటీలను తక్షణమే రద్దు చేయాలని వారు ఒత్తిడి తెచ్చారు. గ్రామ పంచాయతీల



ద్వారానే పంపిణీ జరిపి, అసలైన నిరుపేదలకు ఇండ్లు అందేలా చూడాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడేందుకు తెలంగాణ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు వన్నాల శివాజీ, బిసి జేఏసి ప్రధాన కార్యదర్శి ఇప్పకాయల సాగర్, ఉపాధ్యక్షులు మామునూరు ప్రవీణ్ కుమార్, కొలిపాక క్రాంతికుమార్, బిసి జాతీయ సంక్షేమ సంఘం మహిళా జనరల్ సెక్రెటరీ దేవసాని ప్రియదర్శిని, ప్రజాసంఘాల నాయకులు రామ్ సారయ్య, బండ తిరుపతి, దాట్ల ప్రభాకర్, పోగు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

హుజురాబాద్‌లో క్రెటా కారు బీభత్సం

అదుపు తప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టి బోల్తా..

. జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణ పరిధిలోని వరంగల్ కరీంనగర్ జాతీయ రహదారి పై శుక్రవారం తెల్లవారుజామున వివేకానంద విగ్రహం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అతివేగంగా దూసుకొచ్చిన ఓ క్రెటా కారు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని, చెట్టును బలంగా ఢీకొట్టి బోల్తా పడింది. కారులో ఉన్న ఎయిర్‌బ్యాగ్‌లు (బెలూన్లు) సమయానికి తెరుచుకోవడంతో అందులోని ఐదుగురు యువకులు స్వల్ప గాయాలతో ప్రాణాపాయం నుండి అద్భుతంగా బయటపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం... జమ్మికుంటకు చెందిన ఐదుగురు యువకులు క్రెటా కారులో వరంగల్ వైపు ప్రయాణిస్తున్నారు. హుజురాబాద్ వివేకానంద విగ్రహం వద్దకు రాగానే కారు ఒక్కసారిగా అదుపు తప్పింది. వేగంగా వెళ్లి ఎదురుగా ఉన్న విద్యుత్ పోల్‌ను, చెట్టును ఢీకొట్టడంతో అవి విరిగిపడ్డాయి. అనంతరం కారు అక్కడే ఉన్న పోచయ్య హోటల్ ముందు తలకిందులైంది. ఈ ప్రమాదంలో కారు పూర్తిగా ధ్వంసమవగా, హోటల్‌కు సంబంధించిన



ఫర్నిచర్ కూడా ధ్వంసమైంది. తెల్లవారుజామున సమయం కావడం, రోడ్డుపై ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాద సమాచారం అందుకున్న హుజురాబాద్ ఏఎస్ఐ కమల తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. కారును రోడ్డుపై నుండి తొలగించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

పదో తరగతి ప్రతిభావంతులకు నగదు పురస్కారాల అందజేత

డిటిఎఫ్ నాయకుడి ఉదారత

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ జిల్లా పరిషత్ సెకండరీ బాలికల పాఠశాలలో గత ఏడాది పదవ తరగతి పరీక్షల్లో 500కు పైగా మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన తొమ్మిది మంది విద్యార్థినులకు నగదు పురస్కారాలను అందజేశారు. డీటీఎఫ్ నాయకుడు తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రూ. 10,000 నగదును పాఠశాల ఆవరణలో విద్యార్థినులకు బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల వేదికగా జరిగిన కార్యక్రమంలో డిటిఎఫ్ నాయకుడు ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ ఇదే ఉత్సాహాన్ని కొనసాగించాలని కోరుతూ, ప్రతి ఏడాది హుజురాబాద్ జిల్లా పరిషత్ బాలికల పాఠశాల నుండి



ఎంత మంది విద్యార్థినులు 500 మార్కులకు పైగా సాధిస్తే, అంతమందికీ తన వంతుగా నగదు పురస్కారాలు అందిస్తానని ఆయన ఈ వేదికపై ప్రకటన చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు (హెచ్ఎం) బొరగాల తిరుమల, స్వామి రావు, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రతిభావంతులైన తోటి విద్యార్థులను అభినందించారు.

హుజూరాబాద్ వార్త



తెలంగాణ సంస్కృతిని చాటిన విఎస్ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

హుజూరాబాద్ మండలంలోని సింగాపూర్ విఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు రూపమైన బతుకమ్మ పండుగను పురస్కరించుకుని కళాశాల విద్యార్థినులు ఉత్సాహంగా ఈ సంబరాల్లో పాల్గొన్నారు. రంగురంగుల, రకరకాల తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి తమ నైపుణ్యాన్ని చాటారు. విద్యార్థినుల బతుకమ్మల ఆటపాటలతో కళాశాల ప్రాంగణమంతా పండుగ వాతావరణం సంతరించుకుంది. పూల సౌరభాలు, విద్యార్థుల సాంప్రదాయ దుస్తులు క్యాంపస్‌కు ప్రత్యేక శోభను తీసుకువచ్చాయి. ఈ సందర్భంగా విద్యార్థులు బతుకమ్మ పండుగ విశిష్టతను, తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవాన్ని చాటిచెప్పారు. ఈ వేడుకల్లో కళాశాల ప్రిన్సిపాల్ తాళ్లపల్లి అజయ్ కుమార్, కల్చరల్ ఆర్గనైజర్ ఎన్. రమాదేవి, అధ్యాపక బృందం కోమల, రచన, తిరుపతి, సదయ్య తదితరులు పాల్గొన్నారు. కళాశాల యాజమాన్యం, అధ్యాపకులతో పాటు పెద్ద సంఖ్యలో హాజరైన విద్యార్థులు వేడుకలను విజయవంతం చేశారు.

హుజురాబాద్‌లో కాన్షీరాం 20వ వర్ధంతి వేడుకలు



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) వ్యవస్థాపకులు, బహుజన ఉద్యమ నిర్మాత మాన్యశ్రీ కాన్షీరాం 20వ వర్ధంతిని పురస్కరించుకుని హుజూరాబాద్‌లోని బీఎస్పీ పార్టీ కార్యాలయంలో నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. అనంతరం బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు రాజకీయ చైతన్యం కల్పించి, రాజ్యాధికారంలో భాగస్వాములను చేయడమే లక్ష్యంగా కాన్షీరాం తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. బహుజనుల ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. కాన్షీరాం చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు, జూపాక ఉప సర్పంచ్ గిన్నారపు మహేందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాతంగి అశోక్, పార్లమెంట్ ఇంచార్జీ లు అక్కి బాలకిషన్, దొడ్డే శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు నల్లాల శ్రీనివాస్‌తో పాటు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ముందస్తు బతుకమ్మ వేడుకలు.

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంలో నీ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో శుక్రవారం ముందస్తు వేడుకలు కళాశాల ప్రిన్సిపాల్ కుమార్ ఆధ్వర్యములో ఘనంగా నిర్వహించ బడ్డాయి .ఈ సందర్భంగా మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు బతుకమ్మ పాటలతో ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు భాస్కర్, కత్తెర శాల, లైబ్రేరియన్ రామ్ మోహన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు



తెలంగాణ సంస్కృతికి
బతుకమ్మ పండుగ ప్రతిబింబం
గాయత్రి విద్యానికేతన్ చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్
ముందస్తు బతుకమ్మ వేడుకలు.. విద్యార్థినుల ఆటపాటలు

పెద్దపల్లి, ప్రభాతవార్త: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గాయత్రి విద్యానికేతన్ చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాలలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఉత్సాహంగా నిర్వహించారు. కళాశాల డిగ్రీ విద్యార్థులు వివిధ రకాల పూలు, పత్రాలతో బతుకమ్మలను అందంగా పేర్చి మైదానంలో ఏర్పాటు చేసి, సంప్రదాయ నృత్యాలు, పాటలతో వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గాయత్రి విద్యానికేతన్ చైర్మన్ అల్లెంకి రజిని శ్రీనివాస్ గౌరమ్మకు పూజలు నిర్వహించి విద్యార్థులతో కలిసి సంబరాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణలో విశిష్టమైన పండుగ అని, ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా మహిళలందరూ పుట్టింటికి చేరి తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఈ పండుగ ప్రత్యేకత అని వివరించారు. పూలతో బతుకమ్మలను అలంకరించి పాటలు, కోలాటాలతో సామూహికంగా వేడుకలు నిర్వహించడం మన వారసత్వ సంపదకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ



సంప్రదాయాలను చిన్నతనం నుంచే విద్యార్థులకు పరిచయం చేసి భావితరాలకు అందించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణలో అతిపెద్ద పండుగల్లో ఒకటని, ప్రకృతిలో లభించే పూలను పూజించడం ద్వారా ప్రకృతిపై గౌరవాన్ని చాటుతామని తెలిపారు. మహిళలు తమ జీవితంలోని కష్టాలను మరచి ఆనందంగా కలిసిమెలిసి జరుపుకునే ఈ వేడుకలను కళాశాలలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా అందరికీ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అల్లెంకి రజనీదేవి, ప్రిన్సిపాల్ జె.రవీందర్, మహిళా అధ్యాపకులు పాల్గొన్నారు. మహిళా అధ్యాపకులు ప్రత్యేకంగా తయారుచేసిన బతుకమ్మ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

అమరవీరుల ఆశయాల సాధనకు
ప్రజా ఉద్యమాలు కొనసాగిస్తాం
తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి కొమురయ్య
జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ 16వ ఆవిర్భావ దినోత్సవం

పెద్దపల్లి, ప్రభాతవార్త: అమరవీరులు కలలుగన్న ప్రజాస్వామిక తెలంగాణ, సామాజిక న్యాయం, సమానత్వం సాధించే వరకు ప్రజా ఉద్యమాలను కొనసాగిస్తామని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి కొమురయ్య అన్నారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద నిర్వహించిన తెలంగాణ ప్రజా ఫ్రంట్ 16వ ఆవిర్భావ దినోత్సవంలో ఆయన పతాకావిష్కరణ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పులిపాక రవీందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కొమురయ్య మాట్లాడుతూ, 2010 అక్టోబర్ 9న ప్రజా యుద్ధనౌక గద్దర్ తొలి అధ్యక్షుడిగా తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఏర్పాటైందని, అప్పటి నుంచి పౌర ప్రజాస్వామ్య హక్కులు, సామాజిక న్యాయం, సమానత్వం, దున్నేవాడికి భూమి, నీళ్లు, నిధులు, నియామకాల సాధన కోసం అనేక ఉద్యమాలు నిర్వహించిందని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ సాధన కోసం గద్దర్, పులిమామిడి మద్దిలేటి, ఆకుల భూమయ్య, కనకాచారి, రవీందర్ రెడ్డి, నల్ల వసంత్ తదితరులు చేసిన పోరాటాలు, త్యాగాలు చిరస్మరణీయమన్నారు. అమరవీరుల ఆశయాలు నేటికీ పూర్తిస్థాయిలో నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ, ప్రజాస్వామిక తెలంగాణ వాదాన్ని బలంగా వినిపించిన ఆకుల భూమయ్య హత్యపై సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసీల హక్కుల కోసం పీసా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, మూతపడిన నిజాం షుగర్ ఫ్యాక్టరీ,



తెలంగాణ సంస్కృతి,
సంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీక
పెద్దపల్లి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీకని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో విద్యాసంస్థల పాత్ర ఎంతో కీలకమని పెద్దపల్లి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి అన్నారు. పెద్దపల్లి ట్రినిటీ బీఈడీ కళాశాల, కరీంనగర్ ట్రినిటీ సీబీఎస్ ఈ పాఠశాలలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఆమె ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బతుకమ్మ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీక అని, పూలను పూజించే గొప్ప పండుగగా ప్రత్యేక గుర్తింపు పొందిందని పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ సంప్రదాయాలను కాపాడే ఈ పండుగను విద్యార్థినులు, ఉపాధ్యాయులు కలిసి ఉత్సాహంగా జరుపుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ విద్యార్థినులు, ఉపాధ్యాయులు, మహిళలు



సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ సందడి చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ట్రినిటీ విద్యా సంస్థల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



ఐడిపిల్ పరిశ్రమలను పునరుద్ధరించాలని, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరారు. ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు కల్పించడంతోపాటు కౌలు రైతులకు చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని, దళిత కుటుంబాలకు 5 ఎకరాల వ్యవసాయ భూమి ఇచ్చి సాగునీటి సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి గాండ్ల మల్లేశం, దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడీ సుదర్శన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యూ రాష్ట్ర అధ్యక్షుడు కె. విశ్వనాథం, రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెల్తురు సదానందం, పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా సహాయ కార్యదర్శి రెడ్డి రాజుల సంపత్, రైతు కూలి సంఘం (ప్రజా పంథా) జిల్లా అధ్యక్షుడు ఎల్. భీమన్న, కునారం భూసాధన సమితి కన్వీనర్ గూళ్ల రాజన్న సందేశాలు ఇచ్చారు. అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర కమిటీ సభ్యుడు సిహెచ్ యాకూబ్ ఆలపించిన గీతాలు అలరించాయి. తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కమిటీ సభ్యులు కే రాజు, కాంపల్లి అంజయ్య, దస్తగిరి, మోహన్, రైతు కూలి సంఘం జిల్లా కమిటీ సభ్యుడు బండారి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ..

సుల్తానాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని ప్రముఖ విద్యావేత్త ఎం. శంకరయ్య అన్నారు. కనుకుల గ్రామంలోని హర్ష హైస్కూల్‌లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పండుగ సందడి నెలకొంది. తెలంగాణ సంప్రదాయాలను ప్రతిబింబించేలా వేడుకలను ఉత్సాహంగా జరుపుకొన్నారు.బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానంలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందని, ఇలాంటి వేడుకలతో సంప్రదాయాలు, సంస్కృతిపై భావితరాలకు అవగాహన కలుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం. ఉమాదేవి, డైరెక్టర్ ఎస్‌కే ఇక్బాల్, సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వి. కిరణ్ పాల్గొన్నారు.



పెద్దపల్లి వార్త



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా పండగను జరుపుకోవాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ పండుగను విద్యార్థులు ఉత్సాహంగా జరుపుకోవాలని పీఎం శ్రీ జడ్పీహెచ్‌ఎస్ అప్పన్నపేట పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పురుషోత్తం అన్నారు. శుక్రవారం పాఠశాలలో ముందస్తు సద్దుల బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. శనివారం నుంచి దసరా సెలవులు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులు పాఠశాల ప్రాంగణంలో బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు పురుషోత్తం మాట్లాడుతూ విద్యార్థులు దసరా సెలవులను సద్వినియోగం చేసుకోవాలని, ఆటపాటలతో ఆనందంగా గడుపుతూనే చదువుపై కూడా శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పురుషోత్తంతోపాటు ఉపాధ్యాయులు అశోక్, రాజేశ్వర్, సుమిత్ కుమార్, భాస్కర్, జ్యోతి, వాసంతి, శ్యామల, సురేందర్, సోని, సీఆర్ పీ తిరుపతి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి న్యాయ సేవాధికార సంస్థలను సంప్రదించాలి
జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీనిజ కోహిర్కర్



పెద్దపల్లి, ప్రభాతవార్త: దివ్యాంగ విద్యార్థులకు ఏవైనా సమస్యలు ఎదురైతే జిల్లా లేదా మండల న్యాయ సేవాధికార సంస్థలను సంప్రదించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీనిజ కోహిర్కర్ సూచించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల ఆదేశాల మేరకు పెద్దపల్లిలోని స్ఫూర్తి మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలను న్యాయ సేవాధికార సంస్థల దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వం నుంచి లభించే సదుపాయాలు అందించేందుకు అవసరమైన సహకారం అందిస్తామని పేర్కొన్నారు. దివ్యాంగులకు అందుబాటులో ఉన్న న్యాయ సేవలు, ప్రభుత్వ ప్రయోజనాలపై అవగాహన పెంపొందించుకోవాలని, సమస్యలు ఎదురైనప్పుడు సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలిపారు.

ముందస్తు బతుకమ్మ దసరా సంబరాలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త మండల కేంద్రంలోని వేదవ్యాస పాఠశాలలో ముందస్తుగా సద్దుల బతుకమ్మ దసరా వేడుకలు శుక్రవారం నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జూపాక ఉమామహేశ్వర్ డైరెక్టర్ గుర్రం దివాకర్ మాట్లాడుతూ తెలుగు సంస్కృతి సంప్రదాయాలను చిన్నతనం నుండి పిల్లలకు అలవాడేలా చేస్తే ఎంతో క్రమశిక్షణగా ఎదుగుతారని వారిని క్రమశిక్షణ మరియు బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దడం మా వేదవ్యాస లక్ష్యం అన్నారు అనంతరం తీరక పూలతో బతుకమ్మను పేర్చి విద్యార్థినిలు బతుకమ్మ పాటలతో చూడముచ్చటగా కన్నుల పండుగ జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కోటసదయ్య, పాఠశాల సిబ్బంది, పాల్గొన్నారు.

చొప్పదండిలో యదేచ్చగా ఇసుక దందా..

పోలీస్ స్టేషన్ ఎదురుగానే మాఫియాల అడ్డా ...

మామూళ్ల మత్తులో అధికారులు..

మూడు పువ్వులు ఆరు కాయలుగా అక్రమ వ్యాపారం

చొప్పదండి,ప్రభాతవార్త: రయ్ రయ్ మంటూ ఇసుక ట్రాక్టర్లు ప్రజలందరూ చూస్తుండగానే ఉదయం వేళల్లో ఇసుక మాఫియా దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్నా.. ఏకంగా పోలీస్ స్టేషన్ కు వెళ్లే దారిలో అడ్డాపెట్టి ఇసుక మాఫియా దందా చేస్తున్న పట్టించుకోవడం లేదంటూ... ఇదేమి చోద్యం ఇంత బహిరంగంగా అక్రమ ఇసుక దందా కొనసాగుతున్న పట్టించుకోవడం లేదంటూ పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు చొప్పదండిలో ఉదయం 3 గంటల నుండి 6 గంటల వరకు ఈ ఇసుక దందా వ్యవహారం నడుస్తుంది. గతంలో ప్రభుత్వం అనుమతులు ఉండడంతో ఇసుక ఒక ట్రాక్టర్ ట్రిప్పు 1500 నుంచి 2000 వరకు పలికేది. ప్రస్తుతం అక్రమ దందాను కొనసాగిస్తుండడంతో ట్రిప్పుకు నాలుగు వేలకు పైగా ప్రజల నుండి దండుకుంటున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే వారికి ఇసుకను పోసే వారే ఉండరు. పోలీసులు చూస్తుండగానే ఈ వ్యవహారం జరుగుతుందని, వారికి కొందరు పోలీసుల సహకారం ఉండడం వల్లే ఈ దందా యదేచ్చగా, విచ్చలవిడిగా కొనసాగుతుందంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్ కు అధికారులకు నెలకు 10000 ముట్ట చెప్తున్నారంటూ బాహాటంగానే ప్రచారం జరుగుతుండడంతో సామాన్య ప్రజలు వీస్తూ పోతున్నారు. రోజుకు 10 నుండి 20 ట్రాక్టర్ల వరకు అక్రమ ఇసుక దందాను నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది. ఇల్లు కట్టుకుందాం అంటే ఇసుక కె లక్షల రూపాయలు అవుతున్నాయని, తక్కువకు పోయమంటే అటువైపే చూస్త లేరు అంటూ ప్రజలు పేర్కొంటున్నారు. మామూళ్ల వ్యవహారంలో అవి ముట్టకుంటే ఆ ఇసుక మాఫియా కు చెందిన ట్రాక్టర్లను



పట్టుకుంటున్నారంటూ ఆరోపణలు ఉన్నాయి. ఉదయం వేళలో ఏకంగా పదిమందికి పైగా ఇసుక మాఫియా వ్యవహార దారులు పోలీస్ స్టేషన్ కు దగ్గరలోని అందరు చూస్తుండగానే అడ్డవేసి మరి ఇసుక ట్రాక్టర్లను దాటిస్తున్నారంటే, ఎంత గుడ్డు చప్పుడు కాకుండా ఈ వ్యవహారం మామూళ్ల మత్తులో నిలువెత్తు సాక్షిగా కొనసాగుతుందో విస్మయం కలిగిస్తుంది. ఇసుక మాఫియా కు చెందిన ట్రాక్టర్ను పట్టుకుంటే పైన కట్టడం మళ్ళీ దందాను కొనసాగించడం జరుగుతున్న ఈ వ్యవహారానికి పుల్ స్టాప్ లేదంటే సందేహం లేదు. ప్రభుత్వం నిషేధాలు ఇసుకపై విధించిన దళారులు బాగుపడుతున్నారే తప్ప సామాన్య ప్రజలు భారం మోస్తున్నడంతో ఈ ఇసుక వ్యవహారంపై ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో సడలింపులు చేసి సామాన్య ప్రజలకు మేలు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా ఇసుక దందా అంతా గర్రెపల్లి నుంచి ఎక్కువగా ఈ ఇసుక మాఫియా వ్యవహారం నడుస్తుండడం, మొదట ఒకటి, రెండు ట్రాక్టర్లను పట్టుకోవడం తర్వాత ఒప్పందాల ప్రకారం ఈ దందాను నిర్వహిస్తుండడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



వైద్య శిబిరానికి విశేష స్పందన

చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం శరత్ మ్యాక్స్ విజన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ శిబిరంలో పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కంటి పరీక్షలను చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నాగరాజు, విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు కనుమల్ల రాజశేఖర్, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, నాయకులు పెరుమాండ్ల గంగయ్య, ముద్దం తిరుపతి, కొత్త గంగారెడ్డి, చిల్ల శ్రవణ్, వడ్లూరి శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.



కురుమ యువసేన యూత్‌కు టీ షర్టుల పంపిణీ..

రామడుగు,ప్రభాతవార్త : దుర్గామాత నవరాత్రుల ఉత్స వాల సందర్భంగా రామడుగు గ్రామ సర్పంచ్ ఎం.డి. మొయిజ్ కురుమ యువసేన యూత్ సభ్యులకు శుక్రవారం నాడు టీ షర్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కురుమ యువసేన యూత్ సభ్యులు సర్పంచ్ మొయిజ్ కు ప్రత్యేక కృతజ్ఞ తలు తెలిపారు. మున్ముందు కూడా ఇదే విధంగా సహాయ సహకారాలు అందించాలని, దుర్గామాత ఆశీస్సులు ఆయనపై ఎల్లప్పుడూ ఉండాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు కురుమ యువసేన యూత్ సభ్యులు తెలిపారు.

సంప్రదాయలకు ప్రతీక బతుకమ్మ పండుగ



గంగాధర,ప్రభాతవార్త : తెలంగాణ సంస్క ృతి సంప్రదాయలకు బతుకమ్మ ప్రతీకగా నిలుస్తుందని పాఠశాల కరస్పాండంట్ గంగాధర రాజేశం, గుజ్జుల గోపాల్ రెడ్డి అన్నారు. దసరా,బతుకమ్మ పండగలను పురస్కరించుకొని పాఠశాలలో ముందస్తు వేడుకలు జరిపారు.విద్యార్థులు రంగురంగుల పూల తో బతుకమ్మలు పేర్చి పాఠశాల ఆవరణలో బతకమ్మ ఆటలతో ఉత్సాహం నృత్యం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు తెలంగాణ సంస్క ృతి తెలంగాణ సాంప్రదాయాలు పట్ల విలువలు కులమత బేధాలు లేకుండా విద్యార్థులంతా కలిసి మెలిసి ఉండేలా ప్రోత్స హించాలని పిలుపునిచ్చారు.

ఓబులాపూర్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



మల్యాల, ప్రభాతవార్త: మల్యాల మండలం ఓబులాపూర్ లోని ప్రభుత్వ జెడ్పి, ఉన్నత పాఠశాల లో శుక్రవారం బతుకమ్మ వేడుక లను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా, తెలంగాణ సాంస్క ృతి సంప్రదాయాలకు ప్రతిగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని పాఠశాల ఆవరణలో విద్యార్థులు బతుకమ్మ వేడుకలను రంగురంగుల పూలతో పేర్చి సాంప్ర దాయ రీతిలో ఘనంగా నిర్వహించారు, కార్యక్రమంలో ఓబులాపూర్ సర్పం చ్ గ్యాదం కుమార్, ఉప సర్పంచ్ మల్లేశం, పాఠశాల కు చెందిన ప్రధానో పాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు,



ఘనంగా బతుకమ్మ వేడుకలు

రామడుగు, ప్రభాత వార్త : మండలంలోని గుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ లో తెలంగాణ సంస్క ృ తి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు..ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యా ర్థినిలు సంప్రదాయ దుస్తులు ధరించి, వివిధ రకాల రంగు రంగుల పూలతో బతుకమ్మను అందంగా పేర్చారు. అనంతరం బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో సందడి చేశారు.ఈ సందర్భంగా ఇన్ చార్జీ హెచ్ ఎం. కె. దయాకర్ మాట్లాడుతూబతుకమ్మ పండుగ తెలంగాణ అడవడు చుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు పూల విశిష్టతకు, తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో హైమాస్ట్ లైట్ ప్రారంభం



మల్యాల, ప్రభాతవార్త: మల్యాల మండలం మ్యాడంపల్లి గ్రామం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చొప్పదండి ఎమ్మెల్యే సత్యం మంజూరు చేసిన నిధులతో ఏర్పా టు చేసిన హైమాస్ట్ లైట్లను శుక్రవారం సాయంత్రం గ్రామ సర్పంచ్ గాతం అంజయ్య, ఉప సర్పంచ్ కొక్కెర మల్లేశం స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు, కార్యక్రమంలో మండల కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు దిండు ప్రవీణ్ కుమార్, వార్డు సభ్యులు నిమ్మగంగాధర్, నాయకులు గుర్రం సురేష్, ఆకోజు లక్ష్మీనా రాయణతో పాటు స్థానికులు పాల్గొన్నారు

చొప్పదండి వార్త



సింగిల్ విండో రైతుల సంక్షేమమే ధ్యేయం

రూ,30 లక్షల రుణాలను అందజేసిన విండో చైర్మన్ సతీష్ రెడ్డి

మల్యాల, ప్రభాతవార్త: రైతులకు వ్యవసాయ పంట రుణాలతో పాటు అనుబంధ రంగాలపై కూడా దీర్ఘకాలిక రుణాలను అందజేసి రైతుల శ్రేయస్సు కోసం కృషి చేస్తామని మల్యాల మండలం నూకపల్లి సింగిల్ విండో చైర్మన్ నేరెళ్ల సతీష్ రెడ్డి అన్నారు, శుక్రవారం సంఘం పరిధిలోని రైతులు మారంపల్లి నరసయ్య కు 10 లక్షలు, సంకుర్తి లక్ష్మికి 10 లక్షల షిప్ లోన్లను, నల్గొండ రాజిరెడ్డి కి 3 లక్షల డైరీ ఫాం యూనిట్లకు దీర్ఘకాలిక రుణాలకు సంబంధించిన చెక్కులను ఆయన అందజేశారు, ఈ సందర్భంగా చైర్మన్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ, సింగిల్ విండో పరిధిలోని రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ, అంటారు నాతో పాటు వివిధ వ్యవసాయ అనుబంధ రంగాలలో రైతులు ఆర్థిక అభివృద్ధి సాధిం చేందుకు కొత్తగా యూనిట్లు ఏర్పాటుకు దీర్ఘకాలిక రుణాలు మంజూరు చేసేందుకు కృషి చేస్తానన్నారు, రైతులకు కేడీసీసీ బ్యాంకు తక్కువ వడ్డీ తో రుణాలను అందిస్తుందనీ అన్నారు, అంతేకాకుండా బ్యాంకులో డిపా జిట్లు కూడా అధిక వడ్డీ అందజేస్తుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని ఆయన కోరారు, కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ ముద్దం శ్రీనివాస్, సీఈవో అనిల్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు,



ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు

చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి పట్టణంలోని గీతా విద్యాలయం పాఠశాలలో తెలంగాణ సంస్క ృతి సాంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ సంబరాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా విద్యార్థినీ,విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఆర్.లింగారావు మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు పూల వైభవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను సంస్కృతి సాంప్రదాయాలను భావిత రాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని దీనివల్ల విద్యా ర్థులకు ఐక్యత,సాంస్కృతి విలువలు ప్రకృతి పట్ల ప్రేమను పెంపొం దిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గుర్రం ఆనందరెడ్డి, ఉపా ధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ చిత్రపటానికి పాలాభిషేకం



చొప్పదండి,ప్రభాతవార్త: భూపాలపట్నం నుండి వెదురగట్ట బ్రిడ్జి కి 1 కోటి 57 లక్షల నిధులు కేటాయించినందుకు శాసన అభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యంకి గురువారం రాత్రి భూపాలపట్నం వెదురగట్ట నాయకులు, గ్రామ స్తులు మహిళలు కలిసి పాలాభిషేకం ను పండగ లా జరుపుకున్నారు. రెండు గ్రామ ప్రజలు మేడిపల్లి సత్యం కు కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కౌన్సిలర్స్ అన్ని గ్రామాల సర్పంచ్ లు సింగల్ విండో చైర్మన్, భూపాలపట్నం వెదురగట్ట గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యం.. చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

వేములవాడ ప్రభాతవార్త:

పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు చిన్నారుల్లో పోషకాహార లోపం, పుట్టుకతో వచ్చే ఆరోగ్య సమస్యలను తొలిదశలోనే గుర్తించి చికిత్స అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.వేములవాడ ఏరియా ఆసుపత్రిలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 9వ పోషణ మాసం ముగింపు కార్యక్రమానికి ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా సామూహిక సీమంతాలు, అన్నప్రాసనలు నిర్వహించడంతో పాటు బేరా యంత్రాన్ని వినియోగంలోకి తీసుకువచ్చారు.ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ చిన్నారుల్లో వినికిడి లోపం, మాటలు రాకపోవడం, శారీరక ఎదుగుదల సమస్యలను తొలిదశలో గుర్తించి చికిత్స అందించేందుకు వేములవాడలోనే ప్రత్యేక థెరపీ సేవలు అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. అవసరమైన పిల్లలను హైదరాబాద్‌లోని నిమ్స్, సరోజినీదేవి, ఈఎన్‌టీ ఆసుపత్రులకు పంపిస్తున్నట్లు చెప్పారు.మోకాళ్ల ఆపరేషన్లకు సీఆర్ఎం మిషన్..వేములవాడ వంద పడకల ఆసుపత్రిలో పేదలకు ఉచితంగా మోకాళ్ల శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నామని, ఇందుకు అవసరమైన సీఆర్ఎం మిషన్‌ను తాజాగా అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా అర్హులైన వారికి ఉచిత వైద్యం అందిస్తున్నామని పేర్కొన్నారు.కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రతి మంగళవారం 10 నిమిషాలు కార్యక్రమం ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల్లో వసతులు, పోషకాహారం, బాలల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు.



ఆరేళ్లలోపు పిల్లల ఎత్తు, బరువును క్రమం తప్పకుండా నమోదు చేసి, అవసరమైన పోషకాహారం అందించాలని సూచించారు.అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గుర్తించిన ఎదుగుదల లోపాలు, వినికిడి సమస్యలు, రక్తహీనత, పోషకాహార లోపం తదితర సమస్యలున్న పిల్లలను ఆర్‌బీఎస్‌కే వాహనం ద్వారా డీఈఐసీ కేంద్రానికి తరలించి వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు అందుబాటులో ఉన్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, ఆర్డీఓ కేఎస్‌బీ కుమారి, డీఎంహెచ్‌ఓ ఏంజెలా ఆల్బ్రెడ్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలి

డాక్టర్ చిన్నమనేని వికాస్ రావు. దీప
ఎన్గల్ గ్రామంలో ప్రతిమ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

చందుర్తి : ప్రభాతవార్త

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని.గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా"డాక్టర్ దవాఖానా మీ దర్వాజా దగ్గర" అనే నినాదంతో ప్రతిమ ఫౌండేషన్ ప్రతిమ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో సంచార వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని ప్రతిమ ఫౌండేషన్ నిర్వాహకులు చెన్నమనేని వికాస్ దీప అన్నారు. చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వికాస్ రావు దీప దంపతులు మాట్లాడుతూ గ్రామంలో నిరుపేదలకు వ్యవసాయ కూలీలకు రైతులకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు ప్రజల వద్దకే వైద్య శిబిరాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ నడుచుకోవాలన్నారు. ఈ శిబిరంలో ఎన్గల్‌తో పాటు బండపల్లి, చందుర్తి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ శిబిరానికి హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు. 538 మందికి



వివిధ రకాల పరీక్షలను నిర్వహించారు. ఇందులో 56 మందికి శాస్త్ర చికిత్సల కోసం ఆసుపత్రికి రిఫర్ చేశారు.సోమవారం ప్రత్యేక బస్సులో కరీంనగర్‌లోని ప్రతిమ హాస్పిటల్‌కు తీసుకెళ్లి చికిత్స అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.గ్రామీణ ప్రజలు వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లే ఇబ్బందులను తగ్గించి, వారి గడప వద్దకే వైద్య సేవలను తీసుకెళ్లడమే ఈ సంచార వైద్య శిబిరాల ప్రధాన ఉద్దేశమని చెన్నమనేని దీపక్ వికాస్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు శోభారాణి. కటకం మల్లేశం నాయకులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ధ్యేయం..సింగిల్ విండోకు ఆది దిశానిర్దేశం

వేములవాడ రూరల్ ప్రభాతవార్త

వేములవాడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన పాలకవర్గ అభినందన సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. రైతులకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచి, రైతులకు విశిష్ట సేవలు అందించాలని పిలుపునిచ్చారు.వేములవాడ సింగిల్ విండో పరిధిలోని 22 గ్రామాలతో పాటు వేములవాడ రూరల్ మండలంలోని 17 గ్రామాలు, అదనంగా మరో నాలుగు గ్రామాలను కలుపుకొని ఏర్పాటు చేసిన ఈ సహకార సంఘానికి ఎంపికైన చైర్మన్, పాలకవర్గ సభ్యులపై గురుతరమైన బాధ్యత ఉందని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. రైతులకు నిరంతరం సేవలు అందిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసి సంఘానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.నూతనంగా ఎన్నికైన చైర్మన్ వకుళభరణం శ్రీనివాస్‌తో పాటు పాలకవర్గ సభ్యులకు, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. పదవుల ఎంపికలో తీవ్ర పోటీ ఉన్నప్పటికీ, నాయకుల సామర్థం, కష్టపడే తత్వాన్ని ప్రాతిపదికగా తీసుకుని ఎంపికలు చేపట్టామని చెప్పారు. అవకాశం లభించని సీనియర్ నాయకులు, కార్యకర్తలకు భవిష్యత్తులో తగిన గుర్తింపు, ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ పరిధిలోని 13 సహకార సంఘాలకు గాను ఇప్పటివరకు 12 సంఘాల్లో సామాజిక సమతుల్యతను పాటిస్తూ పాలకవర్గాలను విజయవంతంగా ఎంపిక చేసినట్లు వివరించారు.సన్నరకం వరి రైతులకు రూ.500 బోనస్ పక్కాసన్నరకం వరి సాగు చేసిన రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ.500 బోనస్ అందిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీకి కట్టుబడి ఉందని ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. ప్రస్తుతం మార్కెట్‌లో సన్నరకం వడ్లకు మంచి డిమాండ్ లభిస్తుండటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని తెలిపారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి రైతులకు ఉచిత విద్యుత్ అందించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు.రాబోయే రోజుల్లో ఎల్‌నినో



ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని ముందుగానే గుర్తించి రైతులకు అవగాహన కల్పించామని తెలిపారు. రైతులు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించడంలో సహకార సంఘాలు కీలక పాత్ర పోషించాలని, వ్యవసాయ రంగ అభివృద్ధికి పాలకవర్గ సభ్యులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వేములవాడ పురపాలక సంఘం చైర్‌పర్సన్ పుల్కం రాజు, ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుంద రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వేములవాడ ఫ్యాక్స్ చైర్మన్ వకుళభరణం శ్రీనివాస్, రుద్రవరం చైర్మన్ పిల్లి కనకయ్య, రుద్రంగి చైర్మన్ చెలకల తిరుపతి, కోనరావుపేట చైర్మన్ ఎల్లయ్య, స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, డైరెక్టర్లు, వివిధ గ్రామాల నాయకులు, సొసైటీ సభ్యులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వేములవాడ వార్త



ముందస్తు బతుకమ్మ సంబురాలు

బోయిన్ పల్లి ప్రభాత వార్త

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగ. తెలంగాణ ఆడపడుచులు అంతా సంబరంగా జరుపుకునే వేడుక. బంధాలను, అనుబంధాలను గుర్తు చేస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే బతుకమ్మ పండుగ సంబురాలను , వోవేల్స్ స్కూల్లో పాఠశాల యాజమాన్యం నిర్వహించారు. ఈ వేడుకలో విద్యార్థినులు మరియు ఉపాధ్యాయినులు రంగురంగుల బతుకమ్మలను పేర్చి బతుకమ్మ ఆట, పాటలతో అలరించారు. ఈ క్రార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ జె. తిరుపతి రెడ్డి, ప్రిన్సిపల్ జె. మమత మరియు ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు



రూసో బి.ఎడ్ కళాశాలలో ముందస్తు బతుకమ్మ ఉత్సవాలు

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామంలోని రూసో బి.ఎడ్, డి.ఎడ్, ఎం.బి.ఏ కళాశాలలో ముందస్తు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినులందరూ సాంప్రదాయ దుస్తులు ధరించి, రంగు రంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ ఉత్సాహంగా ఆటలాడారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ దేవేందర్ మాట్లాడుతూ.. ప్రకృతిలో లభించే పూలతో, పత్రాలతో ప్రకృతినే పూజించే గొప్ప సంస్కృతి ప్రపంచంలోకెల్ల ఒక్క తెలంగాణ సంస్కృతి లోనే ఉందని కొనియాడారు. ప్రకృతిని పూజించడం, గౌరవించడం మరియు తిరిగి ప్రకృతి నుండి మేలును పొందడం అనే గొప్ప జీవన విధానం బతుకమ్మ పండుగలో దాగి ఉందన్నారు. అటువంటి ఉన్నతమైన సంస్కృతిని రాబోయే తరాలకు అందించాలనే సదుద్దేశంతో ప్రతి సంవత్సరం రూసో విద్యాసంస్థల్లో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంబీఏ, బి.ఎడ్, డి.ఎడ్ విభాగాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

కరెంట్ కోతలతో ఇబ్బందలకు గురి చేస్తున్న ప్రభుత్వం

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండల కేంద్రంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు కత్తెర పాక ఉమా కొండయ్య మాట్లాడుతూ కరెంటు కోతలతో రైతులను తీవ్ర ఇబ్బందులకు కాంగ్రెస్ ప్రభుత్వం గురిచేస్తుందని పేర్కొన్నారు. నేడు సబ్ స్టేషన్ ల ముట్టడి కార్యక్రమం బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నమని ప్రతి ఒక్క రైతు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బి ఆర్ ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

ప్రగతి పాఠశాలలో అంగరంగ వైభవంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని ప్రగతి పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలను శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పద్ధతిలో బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, ఇలాంటి వేడుకల నిర్వహణ ద్వారా విద్యార్థుల్లో మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన



పెంపొందుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి కొప్పుల గోవర్ధన్ రావు, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యం యువత చెడు అలవాట్లకుదూరంగా ఉండాలి

ఏసీపి మడత రమేష్

రామగిరి ప్రభాతవార్త

నిత్యం వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలనీ గోదావరిఖని ఏసిపి మడత రమేష్ అన్నారు.శుక్రవారం రామగిరిమండలం,కల్వచర్ల ప్రధాన రహదార పెట్రోల్ పంపు వద్ద ఆయన జిమ్ ను ప్రారంభించారు. యువత తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అలాగే ఫిట్నెస్ ఉండాలని పేర్కొన్నారు. వ్యాయామం ఉద్యోగాల ఒత్తిడి నిరుద్యోగ సమస్యలతో డిప్రెషన్ లోకి వెళ్తున్న యువతకు జిమ్ ఒక మంచి మెడిసిన్ ల పనిచేస్తుందని జిమ్ చేయడం వల్ల హ్యాపీ హార్మోన్స్ రిలీజ్ అయి మనసు ఉల్లాసంగా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే యువత సాయంత్రం వేళ జిమ్ కు వెళ్లాలని మద్యానికి గాని సిగరెట్ల గాని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. అటువంటి సమయంలో జిమ్ కు వెళ్తే చెడు అలవాట్లు మర్చిపోతారని స్పష్టం చేశారు. రోజుకు కనీసం 45 నిమిషాల వ్యాయామం చేస్తే షుగర్ బిపి గుండె జబ్బులు దరిచేరవని ప్రతి యువత బాడీని ఫిట్నెస్ గా ఉంచుకుంటే భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలు రావని



పేర్కొన్నారు. యువత ప్రోటీన్ పౌడర్లకు దూరంగా ఉండాల ని నేడు ఎన్నో ఆధునిక జిమ్ పరికారాలు రావడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి, రామగిరి ఎస్సై శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి, లొంక కేసారం మాజీ సర్పంచ్ మంజూర్, రాజాపూర్ మాజీ సర్పంచ్ పాశం ఓదెలు,డాక్టర్ మోయిన్, సీనియర్ జర్నలిస్టు జబ్బార్ ఖాన్, జిమ్ యజమానులు ఎండి ముజీబ్ జిమ్ ట్రైనర్ ఎండి సమీ, తదితరులు పాల్గొన్నారు.

పూర్తి నష్టపరిహారం చెల్లించే వరకు పనులు జరగనివ్వం

ఇండస్ట్రియల్ పార్కు పనులను అడ్డుకున్న మేడిపల్లి శివారు రైతులు

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పరిధిలోని మేడిపల్లి శివారులో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు కొరకు సుమారు 220 ఎకరాల భూమిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడం జరిగింది. ఇట్టి భూమిలో ఇండస్ట్రియల్ పార్కులో జరుగుతున్న మట్టి పరిశీలన పనులను శుక్రవారం రైతులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మాకు రావాల్సిన పూర్తి నష్టపరిహారం మరియు డిమాండ్ల విషయంలో ప్రభుత్వ అధికారులు నిరక్ష్యం వహిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే అందరి రైతులకు రావాల్సిన పూర్తి నష్టా పరిహారం స్ట్రక్చర్స్ చెల్లించి



ఇచ్చిన డిమాండ్ లను నెరవేర్చాలన్నారు. అప్పటివరకు మా భూములలో మేమే సాగు చేసుకుని పంటలు పండించుకుంటామని, మా భూములలో ఎలాంటి పనులు జరగనీయమని రైతులు హెచ్చరించారు.

రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం నిలుస్తుంది

కాలువ నీటితో రైతులను ఆదుకుంటాం

మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకన్న

మంథని రూరల్ ప్రభాతవార్త:

ప్రస్తుత ఏలినో ప్రభావంతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారంగా రైతులకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మంత్రి శ్రీధర్ బాబు అన్ని విధాలుగా అండగా ఉంటారని మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న తెలిపారు. శుక్రవారం అయన మాట్లాడుతూ వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రైతులకు కొంత మేరకు ఇబ్బందులు ఎదురవుతున్న మాట వాస్తవమే నని రైతుల ఇబ్బందులను అధిగమించే విధంగా ప్రజా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. డివిజన్ రైతులకు ఎస్సారెస్పీ కాలువ నీరు అందించే విధంగా మంత్రి శ్రీధర్ బాబు ప్రయత్నిస్తున్నారని త్వరలోనే వారికి సాగునీరు అందిస్తామన్నారు.



అదేవిధంగా విద్యుత్ కోతలు లేకుండా రైతులకు 24 గంటల విద్యుత్తు అందించేందుకు అన్ని రకాలుగా చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు .వెంకటాపూర్ లో కోటి 20 లక్షలతో సబ్‌స్టేషన్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. రైతులు ప్రతిపక్ష నాయకుల మాటలు విని రోడ్లపైకి రావద్దని కావాల్సిన సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వంలో రైతులకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ కూడా అందిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

మంథని రూరల్ ప్రభాతవార్త

:మంథని పట్టణంలోని కృష్ణవేణి హైస్కూల్‌లో శుక్రవారం ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు నూతన వస్త్రాలు ధరించి, తీరొక్క పూలతో బతుకమ్మలను అలంకరించి కోలాటాలతో సందడి చేశారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగ అని పేర్కొన్నారు.అనంతరం విద్యార్థుల తల్లులకు సాంప్రదాయబద్ధంగా పేర్చిన బతుకమ్మలకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో ఆర్. మోనిక మొదటి



బహుమతి, ఎ. స్పందన రెండో బహుమతి అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మంథని వార్త



ఘనంగా గార్మి షరీఫ్ వేడుకలు

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం సెంటినరీ కాలనీలో ముస్లిం సోదరులు గ్యార్మి షరీఫ్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక మస్జిద్ లో ప్రత్యేక నమాజ్ చేసిన అనంతరం బైరక్ (జెండా) తీసుకొని ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గౌసేపాక్ జెండా గద్దెపై జెండాను ప్రతిష్టింపజేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆయురారోగ్యాలతో ఉండాలని పాడిపంటలు పండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ వేడుకల్లోమాజీ సర్పంచ్ ఎండి మంజూర్ అధ్యక్షుడు ఇమాముద్దీన్, క్యాషియర్ ఎండి ముజీబ్, ఎండి సలీం, రహీముద్దీన్, అబ్రార్, డాక్టర్ మోయిన్ భాష, మత గురువు మెహబూబ్ ఆలం, హుస్సేన్ బాబా, జహూర్, జావీద్, మురాజ్, షమీం, షాబుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

కాకతీయ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు



మంథని రూరల్ ప్రభాతవార్త

:మంథని పట్టణంలోని కాకతీయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. దసరా సెలవుల నేపథ్యంలో విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, బతుకమ్మ పాటలు, దాండియా నృత్యాలతో సందడి చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, ప్రకృతితో మనకున్న అనుబంధాన్ని చాటిచెబుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ స్వగ్రామాల్లో బతుకమ్మ, దసరా పండుగలను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు



మంథని రూరల్ ప్రభాతవార్త

:మంథనిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలుర)లో శుక్రవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలకు చెందిన మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు కలిసి తంగేడు, పూలతో అందంగా బతుకమ్మను పేర్చారు. అనంతరం గౌరమ్మతో అలంకరించి కళాశాల మైదానంలో బతుకమ్మను ఏర్పాటు చేశారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు సంప్రదాయబద్ధంగా బతుకమ్మ చుట్టూ చేరి ఆటపాటలతో ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. పాటలు పాడుతూ, బతుకమ్మ ఆడుతూ కళాశాల ప్రాంగణాన్ని సందడిగా మార్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఉష, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ (పీవో) శ్రీనివాస్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

సత్యం కుటుంబానికి అండగా బీజేపీ నాయకులురూ.53 వేల ఆర్థిక సాయం

గొల్లపల్లి, ప్రభాతవార్త:

గొల్లపల్లి మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు సిలువేరి సత్యం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబానికి బీజేపీ నాయకులు అండగా నిలిచారు. సత్యం కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న నాయకులు ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.53 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు.బీజేపీ రాష్ట్ర నాయకులు రామ్ సుధాకర్ రావు తన వంతుగా రూ.30 వేలు అందించగా, పార్టీ కార్యకర్తలు సమకూర్చిన రూ.23 వేల మొత్తాన్ని కలిపి కుటుంబ సభ్యులకు అందించారు.ఈ సందర్భంగా రామ్ సుధాకర్ రావు మాట్లాడుతూ, బీజేపీకి సిలువేరి సత్యం చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఆయన తమ మధ్య లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. సత్యం కుటుంబ ఆర్థిక పరిస్థితిని రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి, ఆ కుటుంబానికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ



కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రిపెల్లి సత్యం, మాజీ అసెంబ్లీ కన్వీనర్ కస్తూరి సత్యం, పార్టీ సీనియర్ నాయకులు మంచే రాజేష్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చెవులమద్ది శేఖర్, దూస ప్రశాంత్, మండల నాయకులు సంగెం కళ్యాణ్, చింతకింది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

శరన్నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన ఆలయాలు

గొల్లపల్లి మండలంలో వెల్లివిరుస్తున్న ఆధ్యాత్మిక శో11 వ తేదీ నుండి 20 వ తేదీ (విజయదశమి) వరకు ఉత్సవాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త:

దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గొల్లపల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ఆలయాలు ముస్తాబయ్యాయి. నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఆలయాలు, అమ్మవారి మండపాలను విద్యుత్ దీపాలతో అలంకరించి, చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు వీలుగా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నారు.మండల కేంద్రంలోని వైశ్య సంఘ భవనంలో ఉన్న శ్రీ వాసవీ మాత ఆలయంలో తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని రోజుకో అవతారంలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు వైశ్య సంఘం కార్యవర్గ సభ్యులు తెలిపారు. ఉత్సవాల సందర్భంగా మహిళలకు ప్రతిరోజూ అన్నప్రసాదం అందించనున్నట్లు పేర్కొన్నారు.అదేవిధంగా మండల కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయం, శ్రీ కల్యాణ రామచంద్ర స్వామి ఆలయం, శ్రీ కాలభైరవ సహిత అష్టభుజ దుర్గాదేవి ఆలయంతో పాటు శ్రీరాములపల్లెలోని శ్రీ దుర్గామాత ఆలయంలోనూ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశారు.మండలంలోని మల్లన్నపేట,



రాఘవపట్నం, చెందోలి, తిరుమలాపూర్ (పీడీ), లోత్తునూర్, వెనుగుమట్ల, అగ్గిమల్ల, వెంగలాపూర్, శంకర్రావుపేట, చిల్వాకోడూరు, రంగదామునిపల్లి, భీంరాజుపల్లి తదితర గ్రామాల్లోనూ ఆలయాలను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించేందుకు గ్రామాల వారీగా ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ నెల 11వ తేదీ నుంచి 20వ తేదీ విజయదశమి (దసరా) వరకు అమ్మవారు భక్తులకు రోజుకు ఒక అవతారం లో దర్శనమివ్వనున్నారు. నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉండటంతో మండలవ్యాప్తంగా ఆధ్యాత్మిక సందడి నెలకొంది.

ద్విచక్ర వాహనాలు ఢీ.. ఇద్దరికి గాయాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త:

గొల్లపల్లి మండల కేంద్రంలోని రాఘవపట్నం రోడ్డులో ఎన్వీఆర్ కన్వెన్షన్ సమీపంలో శుక్రవారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన సత్తయ్య టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై రాఘవపట్నం వైపు వెళ్తుండగా, పెగడపల్లి మండలం శాలపల్లి గ్రామానికి చెందిన జశ్వంత్ గొల్లపల్లి వైపు వస్తున్నారు. ఈ క్రమంలో ఎన్వీఆర్ కన్వెన్షన్ సమీపంలో



రెండు వాహనాలు ఢీకొనడంతో వారిద్దరూ గాయపడ్డారు.వెంటనే స్పందించిన స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అంబులెన్స్ సిబ్బంది ప్రథమ చికిత్స అందించి జగిత్యాల ఆసుపత్రికి తరలించారు.

భూవివాదంతో రైతు ఆత్మహత్యాయత్నం

హుజురాబాద్ మండలంలో కలకలం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

కుటుంబంలో తలెత్తిన భూమి వివాదం ఒక రైతు ప్రాణం మీదికి తెచ్చింది. అప్పులు తీర్చేందుకు భూమిని అమ్ముకోనివ్వకుండా సొంత సోదరుడే అడ్డుపడుతున్నాడనే మనస్తాపంతో ఓ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది.గ్రామస్తులు, బాధితుడి కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం... సింగాపూర్ గ్రామానికి చెందిన కేశవేణి పర్వతాలు అనే రైతుకు నలుగురు సోదరులు ఉన్నారు. సుమారు 30 సంవత్సరాల క్రితమే వీరంతా కుటుంబ ఆస్తిని పంచుకుని విడివిడిగా ఉంటున్నారు. అయితే, ఇటీవల పర్వతాలుకు ఆయన సోదరుడు కొమురయ్యకు మధ్య మళ్లీ భూమి విషయంలో వివాదం మొదలైంది. పర్వతాలు తన కుమార్తెల వివాహాల కోసం చేసిన అప్పులను తీర్చేందుకు గాను, తన వాటాకు వచ్చిన భూమిని విక్రయించాలని నిర్ణయించుకున్నాడు. కానీ, అందుకు సోదరుడు కొమురయ్య తీవ్రంగా అభ్యంతరం చెబుతూ



ఇబ్బందులకు గురిచేయడం ప్రారంభించాడు. ఈ సమస్యపై పర్వతాలు పోలీసులను ఆశ్రయించడంతో పాటు, గ్రామంలోని పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీ పెట్టి వివాదాన్ని పరిష్కరించుకోవడానికి ప్రయత్నించాడు. అయినప్పటికీ కొమురయ్య మొండికేస్తూ వేధింపులు ఆపకపోవడంతో, తీవ్ర మనస్తాపానికి గురైన పర్వతాలు పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే 108 వాహనంలో ఆయనను హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం పర్వతాలు ఆసుపత్రిలో అత్యవసర చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

ఎంగిలిపూల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన

మున్సిపల్ చైర్మన్

.జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగ వేడుకలు శనివారం నుండి తొమ్మిది రోజుల పాటు ఎంగిలిపూల బతుకమ్మతో మొదలు సద్దుల బతుకమ్మ వరకు జమ్మికుంట ఆడపడుచులు బతుకమ్మ ఆడుకునేందుకు బొమ్మల గుడి శివాలయం ఆవరణలో బతుకమ్మ ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)



పరిశీలించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ చంద రాజు మేనేజర్ గుర్రాల రాజిరెడ్డి,ఏఈ వికాస్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త



బుచ్చయ్యపల్లిలో ఉచిత వైద్య శిబిరం

ఎండపల్లి, ప్రభాతవార్త:

ధర్మారం మండలం బుచ్చయ్యపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ నేరెళ్ల వంశీక ఆధ్వర్యంలో నంది మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యాన వైద్యురాలు డాక్టర్ సుస్మిత పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో పల్లె దవాఖాన వైద్యుడు డాక్టర్ గడిపే రాజు 109 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఆరుగురి నుంచి రక్త నమూనాలు సేకరించి మలేరియా, డెంగ్యూ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మిట్ట రాజయ్య, ఆరోగ్య పర్యవేక్షకురాలు జీవరాణి, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కళ్యాణి స్కూల్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



బుగ్గారం ప్రభాతవార్త

బుగ్గారం మండల కేంద్రంలోని కళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. బతుకమ్మలు పేర్చి ఆటపాటలతో ఎంతగానో చిన్నారులు అలరించారు.స్కూల్ ఆవరణ బతుకమ్మ ఆటపాటలతో సంబరాలు చేసుకున్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించుకుంటారని తెలంగాణలో బతుకమ్మ గొప్ప పండుగని తెలిపారు అనంతరం గ్రామ శివారులోని చెరువులో బతుకమ్మ నిమజ్జనం చేశారు .ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎండి అబ్దుల్ రహమాన్ ,ప్రిన్సిపాల్ మల్యాల గంగాధర్, వైస్ ప్రిన్సిపాల్ మద్దెల శ్వేత, ఇంచార్జ్ కప్పల మహేశ్వరి ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ



బుగ్గారం ప్రభాతవార్త

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక గా బతుకమ్మ పండుగ నిలుస్తుందని సర్పంచ్ నక్క రాజవ్వ రాజయ్య, మండల విద్యాధికారి మోహన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ పండుగ సంబరాలు వైభవంగా నిర్వహించారు. బతుకమ్మలను వివిధ రకాల పువ్వులతో అందంగా అలంకరించిన విద్యార్థులు ఉపాధ్యాయులు బతుకమ్మ పాటలు పాడుతూ బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. బుగ్గారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవి ప్రసాద్, మనోహర్ ,అశోక్, శ్రీనివాస్ ,విజయలక్షి మ్మ, కృష్ణ కుమారి, అతియా కౌసర్, అరుణ్ కుమార్, సీ ఆర్ పి పురుషోత్తం , నాగరాజు విద్యార్థులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు
రాత్రి గస్తీ ముమ్మరం చేయాలి
రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా
గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సిపి
రికార్డుల నిర్వహణ, దర్యాప్తు వేగంపై అధికారులకు ఆదేశాలు



పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: నేరాల నియంత్రణతోపాటు ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. శుక్రవారం వార్షిక తనిఖీల్లో భాగంగా గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఆయన స్టేషన్ నిర్వహణ, కేసుల పురోగతి, భద్రతా చర్యలను సమీక్షించారు. గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, సీఐలు ప్రసాద్ రావు, లింగమూర్తి కమిషనర్‌కు మొక్కలు అందజేసి స్వాగతం పలకగా, సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించిన కమిషనర్, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, కేసుల సమాచారాన్ని సీసీటీఎనఎస్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. పెండింగ్ కేసుల దర్యాప్తు, నేరాల పరిస్థితి, రౌడీషీటర్ల, హిస్టరీషీటర్ల కదలికలు, పోలీసు నిఘా, రాత్రి గస్తీ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందితో మాట్లాడి వారి వ్యక్తిగత, శాఖాపరమైన సమస్యలను తెలుసుకున్నారు. దుర్గమ్మ ఉత్సవాలు, ఊరేగింపుల నేపథ్యంలో ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా నిరంతర నిఘా కొనసాగించాలని ఆదేశించారు. ట్రాఫిక్‌కు ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవడంతోపాటు డీజేలకు అనుమతి లేదనే నిబంధనను నిర్వాహకులకు స్పష్టంగా తెలియజేయాలని చెప్పారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. స్టేషన్ పరిధిలోని ఓపెన్‌కాస్ట్, సింగరేణి బొగ్గు గనులు, పారిశ్రామిక సంస్థల భద్రతను నిరంతరం పర్యవేక్షించాలని, ఆయా సంస్థల భద్రతా సిబ్బందితో సమన్వయం పెంచుకోవాలని తెలిపారు. సమస్యా త్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి రాత్రి గస్తీని బలోపేతం చేయాలని, ప్రజల ఫిర్యాదులపై వెంటనే స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వర్తిస్తూ నేరస్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ స్పష్టం చేశారు.

కూరగాయల సాగుతో
రైతులకు మెరుగైన ఆదాయం
జిల్లా ఉద్యానవన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్
కూరగాయల తోటలను పరిశీలించిన జిల్లా ఉద్యానవన అధికారి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: నీటి లభ్యతను బట్టి పంటల ప్రణాళిక రూపొందించుకుని కూరగాయల సాగుతో ఆదాయం పెంచుకోవాలని జిల్లా ఉద్యానవన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ రైతులకు సూచించారు. పెద్దపల్లి మండలం పెద్దకల్వాల గ్రామంలో 2 ఎకరాల్లో వివిధ రకాల కూరగాయలు పండిస్తున్న రైతు బుసనవేణ మధుకర్ తోటను ఆయన సందర్శించి సాగు విధానాలను పరిశీలించారు. బీరకాయ, కాకరకాయ, సొరకాయ, దోసకాయ, టమాటా పంటల ద్వారా రోజుకు రూ.4,000 నుంచి రూ.5,000 వరకు ఆదాయం పొందుతున్న మధుకర్ సాగు విధానం ఇతర రైతులకు మార్గదర్శకమని అన్నారు. ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితుల్లో నీటిని తక్కువగా వినియోగించే పంటలపై దృష్టి పెట్టాలని, వరి సాగుతో పోలిస్తే కూరగాయల సాగులో పంట కోతల ద్వారా తరచుగా ఆదాయం పొందే అవకాశం ఉంటుందని వివరించారు. ఉద్యానవన శాఖ తరఫున తీగజాతి పంటలకు వెదురు కర్రల ఆధారం, శాశ్వత పందిళ్ల నిర్మాణం, మల్చింగ్ షీట్లు, కూరగాయల నారు కోసం అర్హతల ప్రకారం రాయితీలు, ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. బిందు సేద్యం పరికరాలపై ప్రభుత్వం అందించే రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాబోయే రబీ సీజన్‌కు ముందుగానే భూమి, నీటి వనరులను అంచనా వేసుకుని తగిన కూరగాయల పంటలను ఎంచుకోవాలని కోరారు. తక్కువ నీటి వినియోగంతో అధిక ఆదాయం పొందే విధానాలు స్థిరమైన వ్యవసాయానికి దోహదపడతాయని పేర్కొన్నారు. క్షేత్ర సందర్శనలో ఉద్యానవన అధికారి ఎస్. మహేష్, ఉద్యానవన విస్తరణ అధికారులు బి. రాము, బి. మహేష్, సిగ్నెట్ ఇరిగేషన్ కంపెనీ డీసీఓ బి. మనోహర్, స్థానిక రైతులు పాల్గొన్నారు.



పెండింగ్‌లో ఉన్న
ఇందిరమ్మ ఇళ్ల పనులపై ప్రత్యేక దృష్టి
నిర్మాణాల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలి
జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన ప్రతి ఇంటి నిర్మాణ పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, పనుల్లో జాప్యాన్ని నివారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో హౌసింగ్ అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన ఇళ్ల మంజూరు, ప్రొసీడింగ్స్ పంపిణీ, నిర్మాణ పనుల స్థితిగతులపై సమీక్షించారు. కొత్తగా మంజూరైన ఇళ్లకు సంబంధించి అర్హులైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేసే ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మొదటి జాబితాలో మంజూరైన ఇళ్లలో నిర్మాణాలు ప్రారంభం కానివాటిని, ఆశించిన పురోగతి సాధించని ఇళ్లను గుర్తించి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని తెలిపారు. పనులు ప్రారంభించకపోవడానికి గల కారణాలను లబ్ధిదారులతో చర్చించి, వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. మొదటి జాబితాలో మార్కింగ్ పూర్తికాని ఇళ్లకు వెంటనే మార్కింగ్ చేయాలని, ఇప్పటికే మార్కింగ్ పూర్తయిన ఇళ్లలో నిర్మాణాలు ప్రారంభించేలా లబ్ధిదారులతో సమన్వయం చేసుకోవాలని పేర్కొన్నారు. నిర్మాణ పనులు వివిధ దశల్లో ఉన్న ఇళ్ల వివరాలను సేకరించి, ప్రతి ఇంటి పురోగతిని నమోదు చేస్తూ నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే అడ్డంకులను గుర్తించి సత్వర పరిష్కారాలు చూపాలని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఇళ్ల నిర్మాణాలు ముందుకు సాగేలా సమష్టిగా పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. లబ్ధిదారులకు పథక మార్గదర్శకాలపై అవగాహన కల్పించి, ఇళ్ల నిర్మాణాలు సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో హౌసింగ్ పీడీ పవన్ కుమార్, డిప్యూటీ ఈఈ దస్తగిరి, ఏఈలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్
పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు..

సుల్తానాబాద్, ప్రభాతవార్త: స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల (ఐపీఎస్) విద్యార్థులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. 10 ఏళ్ల బాలుర విభాగంలో జె శ్రేయన్ గౌడ్ 60 మీటర్ల పరుగు పందెం, బి. మహంత్ కృష్ణ లాంగ్ జంప్‌లో జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచి ఈ నెల 11న ఆసిఫాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. విద్యార్థుల ఎంపిక పట్ల పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపల్ మాటేటి కృష్ణప్రియ హర్షం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన కోచ్ సత్యనారాయణను ప్రశంసించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు క్రీడల్లో మరింత రాణించి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సునీత, మేనేజర్ శివ, వ్యాయామ ఉపాధ్యాయులు సతీష్, జ్యోతి పాల్గొన్నారు.

ప్రభుత్వ శాఖల్లో పారదర్శకతకు
సమాచార హక్కు చట్టం కీలకం
అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు
పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని ఆదేశం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ప్రభుత్వ శాఖల కార్యకలాపాల్లో పారదర్శకత పెంపొందించేందుకు సమాచార హక్కు చట్టం ప్రకారం ప్రజలకు అందించాల్సిన సమాచారాన్ని సకాలంలో అందుబాటులో ఉంచాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సూచించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పౌర సమాచార అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం 2005 కింద అందిన దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించడం అధికారుల బాధ్యత అని తెలిపారు. అక్టోబర్ 5 నుంచి 12వ తేదీ వరకు సమాచార హక్కు వారోత్సవాలు2026 జరుగుతున్నందున జిల్లా, రెవెన్యూ డివిజన్, మండల స్థాయిల్లో ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహించాలని ఆదేశించారు. పౌర సమాచార అధికారులు, సహాయ పౌర సమాచార అధికారులు, మొదటి అప్పీళ్ల అధికారులు చట్టంలోని నిబంధనలు, తమకు నిర్దేశించిన బాధ్యతలపై పూర్తి అవగాహనతో పనిచేయాలని పేర్కొన్నారు. సెక్షన్ 4(1)(బి) ప్రకారం ప్రభుత్వ శాఖలు స్వచ్ఛందంగా వెల్లడించాల్సిన వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. దీనివల్ల ప్రజలకు ప్రభుత్వ కార్యకలాపాలపై సమాచారం సులభంగా అందడంతోపాటు పారదర్శకత బలోపేతమవుతుందని తెలిపారు. అధికారుల వద్ద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని స్పష్టం చేశారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం చూపడం, ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించకపోవడం వంటి అంశాలను తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ బండి ప్రకాష్, హెచ్ సెక్షన్ పర్యవేక్షకుడు ఈశ్వర్, డీఈఓ శారద, జిల్లా మత్స్యశాఖ అధికారి నరేష్ కుమార్ నాయుడు, జిల్లా బీసీ, ఎస్సీ, మైనారిటీ అధికారి ఎం. రవీందర్‌తోపాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి
జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్..

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: విబిజిరాంజీ కింద జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి నిర్మాణ పనులు (గ్రామ పంచాయతీ భవనాలు, విలేజ్ ఆర్గనైజేషన్ (వీ ఓ) భవనాలు, వంటశాలల నిర్మాణాలు, పాఠశాలల మరుగుదొడ్ల) నిర్మాణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన వివిధ నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో కొనసాగుతున్న గ్రామ పంచాయతీ భవనాలు, విలేజ్ ఆర్గనైజేషన్ భవనాలు, పాఠశాలల్లో వంటశాలలు, మరుగుదొడ్ల నిర్మాణ పనుల ప్రస్తుత స్థితిగతులు, ఇప్పటివరకు పూర్తయిన పనులు, ఇంకా పూర్తి కావాల్సిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు, విద్యార్థులకు ఉపయోగపడే ఈ నిర్మాణ పనులను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయడానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, నిర్మాణాల్లో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పనుల్లో జాప్యం జరగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.ప్రభుత్వ పథకాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి చేపట్టిన పనులు ప్రజలకు త్వరగా అందుబాటులోకి వచ్చేలా చూడాలని పేర్కొన్నారు. ముఖ్యంగా పాఠశాలల్లో వంటశాలలు, మరుగుదొడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని సూచించారు.

నీటి లభ్యతకే యాసంగి సాగు

వానాకాలం పంటలను నిరంతరం పరిశీలించాలి
యాసంగిలో 29.3 శాతం తగ్గనున్న సాగు విస్తీర్ణం జిల్లా కలెక్టర్లకు సీఎస్ సంజయ్ జాజు ఆదేశాలు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

వర్షాభావ పరిస్థితులు పంటలను దెబ్బతీస్తున్న నేపథ్యంలో వానాకాలం పంటలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు. నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా యాసంగి సాగు ప్రణాళిక రూపొందించాలని, నీటి ఎద్దడి ప్రాంతాల్లో వరికి ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని సూచించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పంటల పరిస్థితి, వర్షపాతం, యాసంగి సాగు, తాగునీటి సరఫరా, జల సంరక్షణ పనులపై సమీక్షించారు. సెప్టెంబర్ 30 నాటికి రాష్ట్రంలో సాధారణం కంటే 17 శాతం వర్షపాతం లోటు నమోదవగా, అక్టోబర్ 1 నుంచి 9 వరకు లోటు 99 శాతానికి చేరిందని తెలిపారు. వర్షాభావంతో పంటలు వాడిపోతున్న ప్రాంతాలను గుర్తించి రైతులకు సకాలంలో వ్యవసాయ సలహాలు అందించాలని ఆదేశించారు. వానాకాలం 2026లో రాష్ట్రవ్యాప్తంగా 1.31 కోట్ల ఎకరాల్లో పంటలు సాగయ్యాయని, యాసంగి 2026-27లో 65.89 లక్షల ఎకరాల సాగు అంచనా ఉందని వెల్లడించారు. గత యాసంగితో పోలిస్తే సాగు విస్తీర్ణం 29.3 శాతం తగ్గనుందని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని, రైతు ఐడీల నమోదు వేగవంతం చేయాలని సూచించారు. తాగునీటి అవసరాలకు వినియోగించే 34 జలాశయాల్లో ఏడాది అవసరాలకు సరిపడా నీటిని నిల్వ ఉంచాలని, గ్రామాలు, పట్టణాల్లో నిరంతర సరఫరాకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. అవసరమైన ప్రాంతాల్లో డెడ్ స్టోరేజీ నీటి వినియోగానికి ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రామీణ ఉపాధి పనులను వేగవంతం చేస్తూ జల సంరక్షణ నిర్మాణాలకు ప్రాధాన్యమివ్వాలని, తెలంగాణ జలసిరి లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్లు భాస్కర్‌రావు, వెంకారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి పుణ్యాల వెంకటరమణా రెడ్డి,ఉద్యానవన శాఖ అధికారి హేమలత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి,సంప్రదాయ పాటలకు లయబద్ధంగా ఆడిపాడారు.అధ్యాపకులు వేడుకల్లో పాల్గొని విద్యార్థినులను ప్రోత్సహించారు.తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలు ఉట్టిపడేలా సాగిన వేడుకలతో కళాశాలలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దేవరాజం,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

పోతుగల్ లో సరస్వతి విగ్రహ పునఃప్రతిష్ఠాపన

ముస్తాబాద్ ప్రభాత వార్త:

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పోతుగల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం జ్ఞాన సరస్వతి విగ్రహ పునఃప్రతిష్ఠాపించారు.వేద పండితులు, మంత్రోచ్చారణలు,పూజా కార్యక్రమాల నడుమ పాఠశాల వాతావరణం ఆధ్యాత్మిక శోభతో వికసించింది.ఈ కార్యక్రమానికి పాఠశాల విద్యార్థినులు,గ్రామ ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు.ఈ విగ్రహాన్ని పాఠశాలకు బహూకరించిన విగ్రహ దాత ద్యావత్ పాండరి, గ్రామస్థులు,పాఠశాల సిబ్బంది ఘనంగా సత్కరించి, అభినందించారు.పాఠశాలలోని మౌలిక వసతులను పరిశీలించి,వాటి అభివృద్ధి కోసం తన్నీరు నర్సింగరావు దాదాపు రెండులక్షల యాభై వేలరూపాయలకు పైగా భారీఆర్థిక సహాయాన్ని ప్రకటించి తమ ఉదారతను చాటుకున్నారు.దీనితో పాటు స్కూలుకు అవసరమైన సౌండ్ సిస్టమ్ ను తన్నీరు హరిప్రియ విరాళంగా అందజేశారు. ఈ వేడుకలో గౌరవ సర్పంచ్ పెద్ది గారి యాదమ్మ,ఉప సర్పంచ్ కోలకృష్ణ శ్రీనివాస్,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ వరి జ్యోతి వెంకటేష్,మాజీఎంపీపీ అక్కరాజు శ్రీనివాస్,ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే విద్యాశాఖ తరపున మండల విద్యాధికారి (లీనివీ) రవీందర్,కాంప్లెక్స్ హెచ్ఎం భూపతి, మరియు ఈ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రేష్మ సుల్తానా మేడం, పాల్గొని కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.ఈకార్యక్రమంలో స్థానిక వార్డు మెంబర్ జంగారాజు, గ్రామ ప్రముఖులు గీస శంకర్,పుట్ట శ్రీనివాస్, చెక్కపల్లి రాజు,గోదా శ్రీనివాస్,కావటీ మహిపాల్ వంగ దేవయ్య,అక్కరాజు పరశురాములు,చికోటి మహేష్,కాలేరు సుమన్, బండ అంజయ్య,గీసా శ్రీనివాస్,కొప్పు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు ఒకచోట..తవ్వకాలు మరోచోట.. యథేచ్ఛగా అక్రమ మట్టి తరలింపు..

తంగళ్లపల్లి,ప్రభాతవార్త..

తంగళ్లపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ గ్రామ పరిధిలో అక్రమ మట్టి



తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి.అధికారులు ఇచ్చిన అనుమతులు ఒక చోటైతే, తవ్వకాలు జరుగుతున్నది మరో చోట కావడం విస్మయానికి గురిచేస్తోంది.నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఈ దందాపై అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.రెవెన్యూ డివిజనల్ అధికారి ఉత్తర్వుల ప్రకారం శ్ని.వి.ది/1461/2026 ఇందిరమ్మ కాలనీ గ్రామ శివారులోని సర్వే నెం.377 (అంజన్న కుంట) లో 1200 క్యూబిక్ మీటర్ల గ్రావెల్ తవ్వేందుకు అనుమతి ఇచ్చారు.బద్దెనపల్లి శివారులో నిర్మిస్తున్న ఓ రైస్ మిల్లు గోదాంకు అప్రోచ్ రోడ్డు కోసం ఈ అనుమతి ఇచ్చినట్లు ఆర్డర్ లో స్పష్టంగా ఉంది.తవ్వకాలు తహసీల్దార్ నియమించిన అధికారి సమక్షంలోనే జరగాలని ఆర్డీవో షరతు విధించారు.కానీ క్షేత్రస్థాయిలో జరుగుతున్నది వేరు.అనుమతి ఇందిరమ్మ కాలనీలోని అంజన్న కుంటలో అయితే తవ్వకాలు మాత్రం మరోచోట జరుగుతున్నాయి.అనుమతి పొందిన స్థలంలో కాకుండా అక్రమంగా తవ్వకాలు జరుపుతూ ఆర్డర్ కాపీని అడ్డుపెట్టుకుని యథేచ్ఛగా మట్టిని తరలిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఆర్డీవో ఇచ్చిన ఆర్డర్ లోనే తహసీల్దార్ స్వయంగా ఒక అధికారిని నియమించి, తవ్వకాలను పర్యవేక్షించాలని,రికార్డు నిర్వహించాలని స్పష్టంగా పేర్కొన్నారు.కానీ క్షేత్రస్థాయిలో ఎలాంటి అధికారి లేకుండా పట్టపగలే భారీ యంత్రాలతో తవ్వకాలు జరగడం వెనుక అధికారుల నిర్లక్ష్యం,లేక యాజమాన్యంతో కుమ్మక్కు ఉందా అనే ప్రశ్న తలెత్తుతోంది.నిబంధనలు ఉల్లంఘిస్తే అనుమతి తక్షణమే రద్దు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆర్డర్ లో హెచ్చరించినా అక్రమ తవ్వకాల పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ అక్రమ మట్టి దందాపై జిల్లా కలెక్టర్,మైనింగ్ అధికారులు వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అనుమతులు ఒకచోట తీసుకుని మరోచోట తవ్వకాలు జరుపుతున్న నిర్వాహకుల పై, బాధ్యులైన అధికారుల పై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

సిరిసిల్ల పద్మశాలి బిడ్డకు ఎమ్మెల్సీ అవకాశం ఇవ్వాలి.

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో అడ్వకేట్ జేఏసీ కోకన్వీనర్‌గా చురుకైన పాత్ర పోషించిన సిరిసిల్ల వాస్తవ్యురాలు, పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన హైకోర్టు సీనియర్ న్యాయవాది గుడ్ల జ్యోతికిరణ్ శాసనమండలి సభ్యత్వానికి (ఎమ్మెల్సీ) తన పేరును పరిశీలించాలని కాంగ్రెస్ పార్టీని కోరారు. ఇటీవల సిరిసిల్ల పర్యటనలో గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సిరిసిల్ల పద్మశాలి బిడ్డకు ఎమ్మెల్సీ అవకాశం ఇస్తామని ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. శుక్రవారం మధ్యాహ్నం హైదరాబాదులోని గాంధీభవన్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సిరిసిల్ల ప్రాంత కాంగ్రెస్ ప్రముఖులతో కలిసి జ్యోతికిరణ్ కలిశారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో తాను నిర్వహించిన కీలక పాత్రను, సామాజిక సేవలో తన భాగస్వామ్యాన్ని వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీ మరియు ప్రభుత్వ ఆధ్వర్యంలో తనకు ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయాలని కోరుతూ లిఖితపూర్వక వినతిపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో జ్యోతికిరణ్ వెంట సిరిసిల్ల టౌన్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, ఎల్లారెడ్డిపేట మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి గౌస్, కాంగ్రెస్ నాయకులు వైద్య శివప్రసాద్, జిల్లా పద్మశాలి సంఘం కన్వీనర్ ఎల్ల లక్ష్మీనారాయణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోడం శ్రీనివాస్, కొమిరిశెట్టి తిరుపతి, వంగరి దేవదాసు, మ్యాన ప్రసాద్, చేపూరి శ్రీనివాస్, అన్నదాస్ భాను, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుబాల వెంకటేశం, మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ స్వర్గం రాజు, సాయిబాబా టెంపుల్ డైరెక్టర్ అడ్డగట్ల శంకర్, కరీంనగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రేగొండ సందీప్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మాజీ చైర్మన్ గుడ్ల రవి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెర్లుమద్దిలో సైబర్ నేరాల పట్ల అవగాహన సదస్సు

ముస్తాబాద్ ప్రభాత వార్త:

తెర్లుమద్ది గ్రామాములో సిఐ నాగేశ్వర్ రావు ఆధ్వర్యములో సైబర్ నేరాల పట్ల అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ సభలో సిఐ నాగేశ్వర్ రావు మాట్లాడుతూ సైబర్ క్రైమ్ నేరాల గురించి,రోడ్డు భద్రతా నియమాలు,మైనింగ్ డ్రైవింగ్ గురించి గ్రామ ప్రజలకు వివరించడం జరిగింది.

శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

సిరిసిల్ల పట్టణంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో బతుకమ్మ సంబరాలను శుక్రవారం సాయంత్రం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి, వార్డు కౌన్సిలర్ బి. నారాయణ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు సాంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని, రంగురంగుల పూలతో రకరకాల ఆకృతులలో వినూత్నంగా రూపొందించిన బతుకమ్మలను పేర్చారు. విద్యార్థినులు, మహిళలు బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ ప్రాంగణమంతా పండుగ వాతావరణాన్ని నింపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ తెలంగాణ విశిష్ట సంస్కృతి, సంప్రదాయాలు మరియు ప్రకృతితో కూడిన జీవన విధానాన్ని భావితరాలకు అందించడంలో పాఠశాలల్లో ఇలాంటి పండుగలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. విద్యార్థుల్లో కేవలం పాఠ్యాంశాల జ్ఞానమే కాకుండా సాంస్కృతిక, నైతిక విలువలను పెంపొందించడమే తమ పాఠశాల ప్రథమ లక్ష్యమని ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ రాజి రెడ్డి పేర్కొన్నారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరన

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ గంగాధర క్షేత్రంలో ఈ నెల 11 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీ దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రికను శుక్రవారం ఆవిష్కరించారు.సర్పంచ్ మామిడి రాజు,ఆలయ వ్యవస్థాపకులు మూగు నాగరాజు శర్మ, ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఓగ్గు నర్సయ్య యాదవ్,మారుపాక అనిల్ కుమార్,వార్డు సభ్యులు,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

మానకొండూరులో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం.. జాతీయ రహదారిపై కాంగ్రెస్ నేతల ధర్నా

..మానకొండూర్, ప్రభాతవార్త:

కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని మానకొండూరులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పలు నినాదాలు చేపట్టారు. రాహుల్, ప్రియాంకలపై పోలీసుల దాడి చేయడంతో పాటు, విధులకు ఆటంకం కలిగించారని కేసు నమోదు పై చేయడం పట్ల కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. కరీంనగర్ వరంగల్ ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా ,రాస్తారోకో చేపట్టి, నల్ల బ్యాడ్జీలు, నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేశారు. ఓటు బచావో, దేశ్ బచావో నినాదంతో ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన వ్యక్తం చేస్తున్న రాహుల్, ప్రియాంకలపై అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సందర్భంగా మండల అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూసర్ పేరుతో పేదల ఓట్లను తొలగించడానికి కుట్రలు చేసిన ప్రధానమంత్రి మోదీ, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తీరుపై మండిపడ్డారు. 13 కోట్ల ఓట్లు గల్లంతు ఘనత బిజెపి పార్టీ దేనని ఎద్దేవ చేశారు. భారత ప్రజాస్వామ్యానికి ఇది చీకటి రోజన్నారు. ఓటు చోరీకి వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. కాంగ్రెస్ నేతల ధర్నాతో ప్రధాన జాతీయ రహదారిపై ఇరువైపులా వాహనాలు



అరగంట పాటు నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్థానిక పోలీసులు ధర్నా వద్దకు చేరుకొని కాంగ్రెస్ నేతలు చేపడుతున్న ధర్నాను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రవీంద్ర చారి, నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాల పెళ్లి సంపత్ గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ ఓదెల యాదవ్, మండల నాయకులు రామిడి శ్రీనివాస్ రెడ్డి,గుడాల మహేందర్,మడుపు ప్రేమ్ కుమార్, కొండ్ర సురేష్, జీడి శ్యాంసుందర్, కనకం కుమార్, మందల బక్క రెడ్డి, ఎనకంటి శ్రీకాంత్, ముక్కెర సతీష్,మండల కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

గల్ఫ్ కార్మికుల సమస్యలపై ప్రజావాణి

బాధిత కుటుంబాల నుంచి వినతిపత్రాలు స్వీకరించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

తిమ్మాపూర్, ప్రభాత వార్త

:హైదరాబాద్: బేగంపేటలోని మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో శుక్రవారం ప్రజావాణి కార్యక్రమాన్ని టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన గల్ఫ్ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. గల్ఫ్ దేశాల్లో ఉపాధి కోసం వెళ్లి ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్మికులు, వివిధ సమస్యలతో బాధపడుతున్న వారి కుటుంబ సభ్యుల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు.గల్ఫ్ కార్మికులు, వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేలా



కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. బాధిత కుటుంబాలకు అండగా నిలిచి, వారికి తగిన సహాయం అందేలా కృషి చేయడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అని పేర్కొన్నారు.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేసే లక్ష్యంతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గల్ఫ్ బాధితుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మంద భీంరెడ్డి తో పాటు పలువురు ప్రతినిధులు

రైతు సంక్షేమమే ధ్యేయం..

సింగిల్ విండోకు ఆది దిశానిర్దేశం

వేములవాడ రూరల్ ప్రభాత వార్త

వేములవాడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన పాలకవర్గ అభినందన సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. రైతులకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచి, రైతులకు విశిష్ట సేవలు అందించాలని పిలుపునిచ్చారు.వేములవాడ సింగిల్ విండో పరిధిలోని 22 గ్రామాలతో పాటు వేములవాడ రూరల్ మండలంలోని 17 గ్రామాలు, అదనంగా మరో నాలుగు గ్రామాలను కలుపుకొని ఏర్పాటు చేసిన ఈ సహకార సంఘానికి ఎంపికైన చైర్మన్, పాలకవర్గ సభ్యులపై గురుతరమైన బాధ్యత ఉందని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. రైతులకు నిరంతరం సేవలు అందిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసి సంఘానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.నూతనంగా ఎన్నికైన చైర్మన్ వకుళభరణం శ్రీనివాస్‌తో పాటు పాలకవర్గ సభ్యులకు, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. పదవుల ఎంపికలో తీవ్ర పోటీ ఉన్నప్పటికీ, నాయకుల సామర్థం, కష్టపడే తత్వాన్ని ప్రాతిపదికగా తీసుకుని ఎంపికలు చేపట్టామని చెప్పారు. అవకాశం లభించని సీనియర్ నాయకులు, కార్యకర్తలకు భవిష్యత్తులో తగిన గుర్తింపు, ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ పరిధిలోని 13 సహకార సంఘాలకు గాను ఇప్పటివరకు 12 సంఘాల్లో సామాజిక సమతుల్యతను పాటిస్తూ పాలకవర్గాలను విజయవంతంగా ఎంపిక చేసినట్లు వివరించారు.సన్నరకం వరి రైతులకు రూ.500 బోనస్ పక్కాసన్నరకం వరి సాగు చేసిన రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ.500 బోనస్



అందిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీకి కట్టుబడి ఉందని ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. ప్రస్తుతం మార్కెట్‌లో సన్నరకం వడ్లకు మంచి డిమాండ్ లభిస్తుండటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని తెలిపారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి రైతులకు ఉచిత విద్యుత్ అందించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు.రాబోయే రోజుల్లో ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని ముందుగానే గుర్తించి రైతులకు అవగాహన కల్పించామని తెలిపారు. రైతులు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించడంలో సహకార సంఘాలు కీలక పాత్ర పోషించాలని, వ్యవసాయ రంగ అభివృద్ధికి పాలకవర్గ సభ్యులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వేములవాడ పురపాలక సంఘం చైర్‌పర్సన్ పుల్కం రాజు, ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుంద రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వేములవాడ ఫ్యాక్స్ చైర్మన్ వకుళభరణం శ్రీనివాస్, రుద్రవరం చైర్మన్ పిల్లి కనకయ్య, రుద్రంగి చైర్మన్ చెలకల తిరుపతి, కోనరావుపేట చైర్మన్ ఎల్లయ్య, స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, డైరెక్టర్లు, వివిధ గ్రామాల నాయకులు, సొసైటీ సభ్యులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు

చందుర్తి: ప్రభాతవార్త

చందుర్తి మండలం ఎన్గల్. ఆశీరెడ్డి పల్లె. మర్రి గడ్డ ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలను జరిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు బతుకమ్మ ఆటలు ఆడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వంగ తిరుపతి. రజిత. భార్గవి. ఆశీ రెడ్డి పల్లె సర్పంచ్ బొజ్జ మల్లేశం ఉపాధ్యాయులు శ్రీలత. సంజీవ్ కుమార్. సుమలత. పల్లవి. గీతా. రామస్వామి. సంపతి రమేష్. మోనిక.ఆర్చిత సాగరిక. సంఘవి. విద్యార్థులు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

బోయిన్ పల్లి ప్రభాత వార్త

తెలంగాణ ఆడపడుచులు అంతా సంబరంగా జరుపుకునే వేడుక. బంధాలను, అనుబంధాలను గుర్తు చేస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే గొప్ప పండుగ బతుకమ్మ అని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్,బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు లెంకల సత్యనారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మర్ల పేట గ్రామ ప్రజలకు,బోయిన్ పల్లి మండల ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

గీత కార్మికునికి తీవ్ర గాయాలు



రామగిరి ప్రభాతవార్త

ఈత చెట్టు పై నుండి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం బేగంపేట గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం బేగంపేట గ్రామానికి చెందిన నౌ నూరి కొమురయ్య 55 సం,,లు బేగంపేట గ్రామ శివారులో ఈత చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాద వశాత్తు నిచ్చెన జారీ కింద పడిపోయాడు .దీంతో గీత కార్మికునికి నడుము విరిగి తీవ్ర గాయాయ్యాయి .తోటి గీత కార్మికులు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. గీత కార్మికునికి ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గౌడసంఘం అధ్యక్షులు కెక్కర్ల సారయ్య గౌడ్ ,వేముల కొమురయ్య గౌడ్, తాళ్లపల్లి రమేష్ గౌడ్ ,పలువురు గౌడ సంఘం నాయకులు కోరుతున్నారు

బి ఆర్ ఎస్‌లో పలువురు కాంగ్రెస్ నాయకుల చేరిక

కండువాలు కప్పి ఆహ్వానించిన

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సోషల్ మీడియా వారియర్ మాదాసి శ్రీకాంత్, శుక్రవారంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకుడు సలీమ్ బి ఆర్ ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. మంథని మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ సమక్షంలో వారు బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజలు, సొంత పార్టీ నాయకులే విసుగు చెందారని అన్నారు. రాష్ట్ర ప్రజలంతా మళ్లీ కెసిఆర్ సీఎం కావాలని ఆకాంక్షిస్తున్నారని అన్నారు. రానున్నది మళ్లీ బి ఆర్ ఎస్ పాలనేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, లక్కారం సర్పంచ్ అత్తె చంద్రమోళి, బి ఆర్ ఎస్ నాయకులు మాదాచి రమేష్ తదితరులున్నారు.

కాంట్రాక్ట్ కార్మికులకు ఏడవ తేదీ లోపు జీతాలు చెల్లించాలి

ఆర్ జి త్రీ జిఎం కు వినతి



రామగిరి ప్రభాతవార్త

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ప్రతినెల 7వ తేదీ లోపు జీతాలు చెల్లించాలని ఐఎన్టియుసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏరియా ఇన్చార్జి మబ్బు శంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్ జి త్రీ జి యం మధుసూదన్ కు వినతిపత్రం అందజేశారు. అన్ని ఏరియా లో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులకి సింగరేణి సర్కులర్ ప్రకారం ఏదో తేదీలోపు జీతాలు చెల్లించాలని అలాగే సెక్యూరిటీలో శ్రీజ కంపెనీకి చెందిన 15 రోజుల వేతనాలు వెంటనే చెల్లించాలని.అదేవిధంగా కాంటాక్ట్ కార్మికుల సీఎం పిఎఫ్ చిట్టీలు ఇవ్వాలన్నారు.సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులకు ప్రభుత్వ అందిస్తున్న బోనస్ 5500. రూపాయలు ప్రతిసారి ప్రకటించిన తర్వాత కంపెనీ నిరక్ష్యంగా వ్యవహరిస్తుందని ఈసారి ముందస్తుగానే కార్మికుల యొక్క డేటా తీసుకొని కాంట్రాక్ట్ కార్మికులకు చెల్లించాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ఉడుత శంకర్ యాదవ్

ప్రజల సహకారంతోనే నేరాల నివారణ సాధ్యం: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

దసరా పండుగకు ఊర్లకు వెళ్లే వారు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త

:దసరా పండుగ సందర్భంగా చాలామంది తమ స్వగ్రామాలకు, ఇతర ప్రాంతాలకు ప్రయాణాలు చేస్తుంటారని, ఇదే అదనుగా భావించి దొంగలు ఇళ్లలో చోరీలకు పాల్పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, ఐపీఎస్ గారు సూచించారు. పండుగకు ఊళ్లకు వెళ్లే వారు తమ ఇళ్ల భద్రత విషయంలో ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. జిల్లా పరిధిలో చోరీల నియంత్రణకు పోలీసు శాఖ తరఫున అన్ని అవసరమైన చర్యలు చేపడుతున్నామని, రాత్రి వేళల్లో పోలీసు గస్తీని ముమ్మరం చేసినట్లు ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ప్రజల్లో అవగాహన కల్పిస్తూ అప్రమత్తం చేస్తున్నామని పేర్కొన్నారు.తమ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరించినా, అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 112 కు సమాచారం అందించాలని కోరారు. ..దొంగతనాలు దృష్ట్యా పోలీస్ శాఖ వారి పలు సూచనలు.. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం బయటకు కనిపించకుండా పరదా కప్పి ఉంచాలి. మెయిన్ డోర్ లోపల నుంచి లాక్ చేసి.. పక్క డోర్లకు తాళం వేయడం మంచిది. ఊరు వెళ్లేముందు ఇంట్లో బంగారు, వెండి, డబ్బు వంటి విలువైన వస్తువులను బీరువాలో పెట్టకూడదు. బ్యాంక్ లాకర్లలో దాచుకోవడం మంచిది. విలువైన వస్తువులు, వ్యక్తిగత ఆర్థిక విషయాల సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దు. బీరువా



తాళాలు ఇంట్లో కప్ బోర్డులు లేదా ఇతర ప్రదేశాలలో ఉంచకూడదు. ఊరు వెళితే ఇంటి పక్కనవారికి, సంబంధిత పోలీసులకు సమాచారం అందించడం ద్వారా రాత్రి సమయాల్లో గస్తీ తిరగడానికి వచ్చినప్పుడు ఇంటి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. రాత్రి సమయంలో ఏదైనా ఒక రూమ్ లో లైట్ వెలుగుతూనే ఉండేలా ఆన్ చేసి ఉంచాలి. అనుమానిత లేదా కొత్త వ్యక్తులు ఇంటి చుట్టూ తిరగడం కనిపిస్తే వెంటనే 100 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వండి. మీ మొబైల్ కి నోటిఫికేషన్ వచ్చేలా.. ఇంటికి సీసీ కెమెరా అమర్చుకోవాలి. ఇంటి బయట నాలుగు దిక్కులు కవర్ అయ్యేలా కెమెరాలు అమార్చుకోవాలి. చుట్టుప్రక్కల వారిని తమ ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పి వెళ్లడం, ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి. ఇంట్లో ఎవరైనా మహిళలు, వృద్ధులు వద్దకు అపరిచితులు సమాచారం కావాలంటూ వస్తే నమ్మవద్దని చెప్పాలి.

సమాచార హక్కు చట్టం దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

సమాచార హక్కు చట్టంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి

చట్టం కింద అధికారులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలి

పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో నిరక్ష్య్ల వహిస్తే తీవ్రంగా పరిగణిస్తాం

సమాచార హక్కు వారోత్సవాల సందర్భంగా పౌర సమాచార అధికారులకు అవగాహన కార్యక్రమం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త

సమాచార హక్కు చట్టం-2005 కింద అందిన దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల విషయంలో నిరక్ష్య్ల వహించవద్దని ఉన్నతాధికారులు అధికారులను ఆదేశించారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సమాచార హక్కు చట్టంపై పౌర సమాచార అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.అక్టోబర్ 5 నుంచి 12వ తేదీ వరకు సమాచార హక్కు వారోత్సవాలు-2026 నిర్వహిస్తున్న నేపథ్యంలో ప్రజలకు సమాచార హక్కు చట్టంపై విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లా, రెవెన్యూ డివిజన్, మండల స్థాయిల్లో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.సమాచార హక్కు చట్టం కింద పౌర సమాచార అధికారులు, సహాయ పౌర సమాచార అధికారులు, మొదటి అప్పీళ్ల అధికారులు తమకు నిర్దేశించిన బాధ్యతలను పూర్తిస్థాయిలో తెలుసుకొని విధులు నిర్వహించాలని ఆదేశించారు. చట్టం ప్రకారం ప్రజలకు అందించాల్సిన సమాచారాన్ని పారదర్శకంగా అందుబాటులో ఉంచాలని తెలిపారు.సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 4(1)(బి) ప్రకారం ప్రభుత్వ శాఖలు స్వచ్ఛందంగా వెల్లడించాల్సిన సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. దీనివల్ల ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకత పెరుగుతుందని తెలిపారు.అధికారుల పరిధిలో పెండింగ్‌లో ఉన్న సమాచార హక్కు దరఖాస్తులన్నింటినీ త్వరితగతిన పరిష్కరించాలని స్పష్టం చేశారు. దరఖాస్తుల పరిష్కారంలో నిరక్ష్య్ల వహించినా, ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించకపోయినా తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. వై ప్రసాద్, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కిషన్, సూపరింటెండెంట్ జ్యోతి, సంబంధిత అధికారులు, మరియు తదితరులు పాల్గొన్నారు.



ప్రపంచ గుడ్డు దినోత్సవం

కోరుట్ల ప్రభాతవార్త :

పి.వి. నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయానికి చెందిన కోరుట్ల పశువైద్య కళాశాల ఆధ్వర్యంలో నేడు ఖిప్రపంచ గుడ్డు దినోత్సవం 2026ఖి పురస్కరించుకుని భారీ అవగాహన ర్యాలీని నిర్వహించారు. "ప్రోటీన్ దట్ పవర్స్ అండ్ ప్రొటెక్ట్స్" అనే నినాదంతో, కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం, పశుపోషణ విభాగం సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాయి కోరుట్ల కొత్త బస్టాండ్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ దాసరి శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ కొత్త బస్టాండ్ నుండి నంది సర్కిల్ వరకు సాగింది.ఈ సందర్భంగా అసోసియేట్ డీన్ డాక్టర్ దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ గుడ్డులో ఉండే పోషక విలువలపై సమాజంలో విస్తృత అవగాహన కల్పించడమే ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ముఖ్యంగా ఎదుగుతున్న పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, అన్ని వయసుల వారికి గుడ్డు ఒక సంపూర్ణ ఆహారమని, నిత్యం గుడ్డును తీసుకోవడం ద్వారా శరీరానికి కావలసిన అవసరమైన ప్రోటీన్లు, విటమిన్లు అందుతాయన్నారు.విద్యార్థులు గుడ్డు యొక్క ప్రాముఖ్యతను మరియు పోషక విలువలను తెలియజేసే నినాదాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శిస్తూ ప్రజల్లో చైతన్యం నింపారు.ఈ అవగాహన ర్యాలీలో కళాశాల ప్రముఖ అధ్యాపకులు, పశువైద్య నిపుణులు డాక్టర్ వై. రవి కుమార్, డాక్టర్ ఎమ్.వి. గోపాలకృష్ణ, డాక్టర్ రమేష్ భూమయ్య, డాక్టర్ విశాల్, డాక్టర్ జె. రాజు, డాక్టర్ కీర్తన, డాక్టర్ ఆర్. శిరీష, డాక్టర్ కె. శ్రీకాంత్, పశువైద్య కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది, జగిత్యాల జిల్లాకు చెందిన కోళ్ల పెంపకందారులు పాల్గొన్నారు.

కోరుట్లలో ప్రశాంతంగా కొనసాగుతున్న ఆర్టీసీ కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికలు

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణంలో ని టీజీ ఆర్టీసీ డిపో ఆవరణలో శుక్రవారం ఆర్టీసీ కార్మికుల గుర్తింపు సంఘం ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ ఎన్నికల్లో భాగంగా కోరుట్ల ఆర్టీసీ డిపోలో కార్మికులు తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. గత పదేళ్లుగా ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించకపోవడంతో తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు సరైన వేదిక లేక కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తాజాగా ఎన్నికలు నిర్వహిస్తుండటంతో కార్మికులు సంతోషం వ్యక్తం చేశారు. తమ సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసే సంఘాన్ని ఎన్నుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. కోరుట్ల డిపోలో 186 మంది ఓటర్లు ఉండగా, ఇప్పటివరకు 140 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా డిపో అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేశారు.

గేదెలకు ఆవులకు కృత్రిమ గర్భాధారణ ఇంజక్షన్లు చేయించాలి.

జగిత్యాల అగ్రికల్చర్ ప్రభాత వార్త:

జగిత్యాల మండలం పొలాస పశు వైద్య ఉపకేంద్రం పరిధిలోని స్థానిక వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూర పూర్ణచందర్ శుక్రవారం గేదెలకు ఆవులకు కృత్రిమ గర్భధారణ ఇంజక్షన్ వేశారు సబ్ సెంటర్ పరిధిలోని గ్రామాలైన హైదర్ పల్లి పోరండ్ల బాల పెల్లి కండ్ల పెల్లి చర్లపల్లి హనుమాజీపేట తదితర గ్రామాల్లోని చెందిన పాడి రైతులు పశువులు ఎదకు వచ్చిన వెంటనే సమీప పశు వైద్య ఉప కేంద్రం ద్వారా కృత్రిమ గర్భాధారణ ఇంజక్షన్లు ముర్ర జెర్సీ సెమెన్ వేయించాలని కోరారు మేలు రకపు పశు జాతిని పెంపొందించి రైతులు పాల శాతం పెంచి అధిక లాభాలు పొందాలని విజ్ఞప్తి చేశారు

చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్‌కు శరన్నవరాత్రోత్సవాల ఆహ్వానం

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త.



.జగిత్యాల పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయం పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీ గాయత్రి దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్‌కు సంఘం నిర్వాహకులు అందజేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్‌ను ఉత్సవాలకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మానపురి పవిత్ర మహేష్‌తో పాటు పద్మశాలి సేవా సంఘం నిర్వాహకులు పాల్గొన్నారు.

భారత్ పశుదాన్ యాప్ లో పశువుల నమోదుకు సిగ్నల్స్ లేక ఇబ్బందులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



పశువైద్య పశుసంవర్ధక శాఖలో ప్రతి పశువు కృత్రిమ గర్భధారణ వ్యాక్సినేషన్స్ నమోదు చేయడానికి భారత్ పశు దాన్ అనే ఆప్ ను పునరుద్ధరించింది. ప్రభుత్వం తరఫున గొర్రెలకు మేకలకు పశువులకు ఎలాంటి వ్యాక్సిన్ చేసినా కూడా నమోదు చేయాల్సి ఉంటుంది రైతు ఆధార్ తో పాటు కానీ సిగ్నల్స్ ప్రాబ్లమ్స్ వలన పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు సొంత ఫోన్ లే వాడుతున్నారు ప్రభుత్వం ఎలాంటి ఫోనులు సిమ్ములు ఇవ్వలేదని వాపోతున్నారు దీంతోపాటు ఆన్లైన్ సమస్య తీవ్రమవుతుంది కొన్ని సందర్భాలలో ఫోన్ ప్రాబ్లం తో కూడా పశువైద్య శాఖ ఉద్యోగులు మనోవేదన చెందుతూ అధికారులతో చివాట్లు తినాల్సి వస్తుందని వాపోతున్నారు ప్రభుత్వం పున పరిశీలించి ఆన్లైన్ వ్యవస్థపై తగు చర్యలు చేపట్టి భారత్ యాప్ లో సిగ్నల్స్ ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు

రెడ్డి సంఘం అధ్యక్షులుగా పీచు తిరుపతి రెడ్డి

చిగురుమామిడి, ప్రభాత వార్త



:చిగురుమామిడి మండలం పీచుపల్లి గ్రామ రెడ్డి సంక్షేమ సంఘం నూతన కమిటీ గురువారం ఎన్నుకున్నారు. ఇందులో నూతన అధ్యక్షులుగా పీచు తిరుపతి రెడ్డి ఉపాధ్యక్షులుగా గడ్డం ఎల్లారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా సింగిరెడ్డి రవీందర్ రెడ్డి, యాళ్ళ చొక్కా రెడ్డి, పీచు మల్లారెడ్డి, సామ మల్లారెడ్డి, పీచు అంజిరెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పీచు సత్యనారాయణ రెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘ సభ్యులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రెడ్డి సంక్షేమ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. రెడ్డి సంక్షేమ సంఘం అభివృద్ధి కోసం మీ అందరి సహకారం తో కృషి చేస్తాను అని అన్నారు.